ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక
ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపర్ పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
కర్నూలు, డోన్, ఆత్మకూరు, కల్లూరు - 99854 09260
కర్నూలు, కోడుమూరు, నందికొట్కూరు - 9985411379
ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు - 9985171793
నంద్యాల, పాణ్యం, ఆళ్ళగడ్డ, బనగానపల్లె - 9985411377

గుండ్రేవులకు కదలిక..!



రాయలసీమ రైతుల ప్రాణనాడి 'గుండ్రేవుల జలాశయం' నిర్మాణంపై రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. వైసీపీ హయాంలో అంతర్రాష్ట్ర సమస్య అంటూ ఐదేళ్లు పూర్తిగా అటకెక్కించారు. మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లి సభల్లో చర్చించారు. ఆ ప్రాజెక్టుపై కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని, మూడేళ్లలో చేపడుతామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జవాబు ఇచ్చారు. కర్ణాటక, తెలంగాణ, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) అభిప్రాయాలు తెలుసుకోవడానికి సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) పంపించారు. నివేదిక పరిశీలించిన తెలంగాణ ఉమ్మడి ప్రాజెక్టుకు చేపట్టడంతో పాటు 35 టీఎంసీలకు పెంచాలని ప్రతిపాదన చేసినట్లు సమాచారం. రెండు రాష్ట్రాలు చర్చలు జరిపితే ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని రాయలసీమ సాగునీటి నిపుణులు పేర్కొంటున్నారు. ఆ వివరాలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.



తుంగభద్ర నదిపై గుండ్రేవుల జలాశయం ప్రతిపాదిత ప్రాంతం

- కర్ణాటక, తెలంగాణ, కృష్ణా బోర్డుకు డీపీఆర్ పంపిన ప్రభుత్వం
- వైసీపీ హయాంలో అటకెక్కిన వైనం
- కూటమి ప్రభుత్వం రాకతో మళ్లీ కదలిక
- ఉమ్మడి ప్రాజెక్టుకుగా 35 టీఎంసీలకు పెంచాలని తెలంగాణ ప్రతిపాదన
- రెండు రాష్ట్రాలు చర్చలు జరిపితే కొలిక్కి వచ్చే అవకాశం
- ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలి

కర్నూలు, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): కర్నూలు, నంద్యాల, కడప జిల్లాల్లో కర్నూలు-కడప (కేసీ) కాలువ పరిధిలో 2.65,628 ఎకరాల ఆయకట్టు ఉంది. తుంగభద్ర నది నుంచి 39.90 టీఎంసీలు నికర జలాలు కేడబ్ల్యూడీటీ-1 అవార్డు కేటాయింపులు చేశారు. అందులో 8 టీఎంసీలు ఎస్ఆర్‌బీసీ కాలువకు కేటాయించారు. మిగిలిన 31.90 టీఎంసీలు వాటాలో 10 టీఎంసీలు తుంగభద్ర డ్యాం నుంచి, 21.90 టీఎంసీలు నది ప్రవాహం నీటిని సుంకేసుల బ్యారేజీ నుంచి మళ్లించాలి. కోట్ల విజయభాస్కరరెడ్డి సుంకేసుల బ్యారేజీ సామర్థ్యం కేవలం 1.20 టీఎంసీలు మాత్రమే ఉంది. తుంగభద్రకు వరద రోజులు తగ్గిపోవడం, తుంగభద్ర డ్యాం నుంచి వాటా జలాలు విడుదల చేసినా.. తుంగభద్ర నదిలో దాదాపు 350 కిలో మీటర్లు ప్రవహించాల్సి రావడంతో సుంకేసుల బ్యారేజీకి 25 శాతం వాటా నీరు కూడా చేరడం లేదు. దీంతో కేసీ కాలువ చివరి ఆయకట్టు, కర్నూలు నగరంతో పాటు వివిధ గ్రామాలకు సాగు, తాగునీటి కష్టాలు తప్పడం లేదు. ఈ కష్టాలకు చెక్ పెట్టి.. కష్టజీవుల కన్నీళ్లు తుడవాలనే లక్ష్యంతో రాయలసీమ సాగునీటి నిపుణుడు, రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సుబ్బరాయుడు సుంకేసుల బ్యారేజీ ఎగువన తుంగభద్రపై 20 టీఎంసీల సామర్థ్యంతో గుండ్రేవులు గ్రామ సమీపంలో అదనపు రిజర్వాయర్ (గుండ్రేవుల) నిర్మాణానికి ప్రతిపాదించారు. ఉమ్మడి రాష్ట్రం చివరి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి సర్వేకు నిధులు ఇవ్వడం, ఆ వెంటనే హైదరాబాద్‌కు చెందిన ఆర్వే సంస్థ నది ఇరువైపుల ఏపీ, తెలంగాణ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో సర్వే చేసి రూ.2,890 కోట్లకు సవివర ప్రాజెక్టు రిపోర్ట్ (డీపీఆర్) ఇచ్చారు. ఈ ప్రాజెక్టు నిర్మిస్తే కర్నూలు, నంద్యాల, కడప జిల్లాల్లో కేసీ ఆయకట్టుకు సాగునీరు, కర్నూలు నగరానికి తాగునీటి పాటు జలాశయం ఎగువన కోడుమూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాలో గురురాఘవేంద్ర, పులికనుమ ఎత్తిపోతల పథకాల ద్వారా తాగు, సాగునీరు అందే అవకాశం ఉంది.

గత టీడీపీ ప్రభుత్వంలో రూ.2,980 కోట్లు మంజూరు

రాష్ట్ర విభజన తరువాత అధికారం చేపట్టిన సీఎం చంద్రబాబు సారథ్యంలోని టీడీపీ ప్రభుత్వం మొదట్లో గుండ్రేవుల జలాశయంపై దృష్టి సారించలేదు. ఈ ప్రాజెక్టు కోసం రాయలసీమ సాగునీటి సమితి ఆధ్వర్యంలో రైతులు నిరసనలు, కర్నూలు నుంచి గుండ్రేవులకు పాదయాత్ర చేశారు. 2019 ఎన్నికలకు ముందు టీడీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై దృష్టి సారించింది. అదే సమయంలో కాంగ్రెస్ నుంచి టీడీపీలో చేరిన ప్రస్తుత డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి గుండ్రేవుల మంజూరు చేయాలనే షరతు పెట్టారు. 2019 ఫిబ్రవరి 21న రూ.2,890 కోట్లు మంజూరు చేస్తూ నాటి టీడీపీ ప్రభుత్వం జీవో ఆర్‌టీ నం.154 జారీ చేయడమే కాకుండా కోడుమూరు పర్యటనలో సీఎం చంద్రబాబు నిధులు మంజూరు శిలాఫలకం వేశారు. ఎట్టకేలకు గుండ్రేవుల జలాశయానికి తొలి అడుగు పడింది.

మిగతా 6వ పేజీలో

వైభవంగా భ్రామరి కుంభోత్సవం

- హారతి ఇచ్చిన స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు
- శ్రీశైలంలో నిజరూపాలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు



రాశిగా పోసిన అన్నం

శ్రీశైలం, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లా శ్రీశైల మహాక్షేత్రంలో భ్రమరాంబికాదేవి కుంభోత్సవాన్ని మంగళవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఏటా చైత్రమాసంలో పౌర్ణమి తర్వాత అమ్మవారికి కుంభోత్సవాన్ని నిర్వహించడం సంప్రదాయబద్ధంగా వస్తోంది. ఇందులో భాగంగానే భ్రమరాంబికా దేవి ఆలయాన్ని గుమ్మడికాయలు, నిమ్మకాయలు, పుష్పాలతో సుందరీకరించారు. ఉదయాన్నే అమ్మవారికి ప్రాతఃకాల పూజలు నిర్వహించారు. అనంతరం నవావరణ పూజ, ఖడ్గమాల, త్రిశతి, అష్టోత్తర కుంకుమ పూజలు, పారాయణాలు నిర్వహించారు. అలాగే రజకుని చేత అమ్మవారి ఆలయంలోని శ్రీచక్రం వద్ద ఆనవాయితీ ప్రకారం ముగ్గువేయించి కుంభోత్సవానికి నాందిపలికారు. అలాగే హరిహరరాయ గోపురం వద్ద గల మహిషాసురమర్దిని అమ్మవారికి పూజాదికాలు జరిపి ఆ తర్వాత గుమ్మడికాయలు, కొబ్బరికాయలతో పాటు నిమ్మకాయలతో స్వాత్వికబలిని సమర్పించారు. పసుపు, కుంకుమను సమర్పించి అమ్మవారికి శాంతి ప్రక్రియ క్రతువును సంప్రదాయబద్ధంగా పూర్తిచేశారు. సాయంత్రం ప్రదోషకాల పూజల అనంతరం మల్లికార్జున స్వామికి అన్నాభిషేకం చేసి ఆలయాన్ని మూసివేశారు. అదేవిధంగా అమ్మవారి ఆలయానికి ఎదురుగా ఉన్న సింహ మంటపం వద్ద వండిన అన్నాన్ని కుంభరాశిగా పోశారు. ఆ తర్వాత సంప్రదాయాన్ని అనుసరించి స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతిని సమర్పించారు. ఆ తర్వాత రెండో విడతగా అమ్మవారికి గుమ్మడికాయలు, కొబ్బరికాయలతో సాత్వికబలిని ఇచ్చారు. చివరగా అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించి పిండివంటలతో మహానివేదన ఇచ్చారు. ఈ ఉత్సవంలో భాగంగానే గ్రామదేవత అంకాలమ్మ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ రాజకుమారి, ఆలయ ఈవో ఎం. శ్రీనివాసరావు, అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

నిజరూపాలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

శ్రీశైలంలో జరిగే కుంభోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం భ్రమరాంబికాదేవి అమ్మవారు నిజరూప అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఏడాది కుంభోత్సవం జరిగే రోజున మాత్రమే అమ్మవారు నిజరూప అలంకరణతో దర్శనమివ్వడం ఇక్కడ సంప్రదాయబద్ధంగా వస్తోంది. మిగతా రోజు అమ్మవారు విశేషమైన అలంకరణతో శాంతిస్వరూపిణిగా భక్తులకు దర్శనభాగ్యం కల్పించేవారు. అయితే కుంభోత్సవం సందర్భంగా భ్రామరి అమ్మవారి నిజరూప దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. అమ్మవారి నిజరూప దర్శన సమయంలో మల్లికార్జునస్వామి దర్శనాన్ని నిలిపివేశారు.

పల్లకీ ఉత్సవం

స్వామి, అమ్మవార్ల పల్లకీ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు. పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొన్నారు.



అమ్మవారికి హారతి ఇస్తున్న స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు



గుమ్మడికాయలు సమర్పిస్తున్న సిబ్బంది, భక్తులు

పత్తి అధరహో..

క్వింటం రూ. 8021



విక్రయానికి వచ్చిన పత్తి దిగుబడి

ఆదోని అగ్రికల్చర్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి) : ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో మంగళవారం పత్తి ధరలు భారీగా పెరిగాయి. క్వింటం పత్తి గరిష్టంగా రూ.8021 చేరుకుంది. ఈ సీజన్‌లో ఇదే రికార్డు స్థాయి ధర. పత్తి ధరలు మళ్లీ పుంచుకోవడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 90శాతంపైగా చిన్న, సన్నకారు రైతులు ఇప్పటికే వచ్చిన ధరకు అమ్ముకున్నారు. గత వారంతో పోల్చితే పత్తి ధర క్వింటానికి రూ.200పైగా ధర పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్‌లో దూది పత్తి గింజల ధరలు పెరగడంతో స్థానిక మార్కెట్‌లో పత్తి ధరలు పెరిగాయని కాటన్ మర్చెంట్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. 988 క్వింటాళ్ల పత్తి విక్రయానికి రాగా కనిష్ఠ ధర రూ.4250, గరిష్ఠ ధర రూ.8021, మధ్య ధర రూ.7525 పలికింది.

కన్నీళ్లు పెట్టిస్తున్న ఉల్లి

- తగ్గిన దిగుబడులు
- రోజు రోజుకూ పతనమవుతున్న ధరలు
- లబోదిబోమంటున్న రైతన్నలు



కర్నూలు అగ్రికల్చర్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోనే ఉల్లి పంట సాగులో మొదటి స్థానంలో ఉన్న ఉమ్మడి కర్నూలు జిల్లా రైతులకు ఆ ఉల్లి కన్నీళ్లు పెట్టిస్తోంది. ప్రస్తుతం ఉల్లి దిగుబడి పూర్తిగా తగ్గిపోయినా, ధర మాత్రం రోజురోజుకు పతనం కావడంపై ఇదేమీ ఘోరమంటూ రైతులు లబోదిబోమంటున్నారు. వాస్తవంగా సప్లయ్ తగ్గినప్పుడు ధర పెరగాలి. అయితే.. సప్లయ్ లేకపోయినా కర్నూలు మార్కెట్‌యార్డులో ఉల్లి ధర తగ్గుతోంది. మంగళవారం కర్నూలు మార్కెట్‌యార్డుకు కేవలం 914క్వింటాళ్ల ఉల్లి మాత్రమే అమ్మకానికి వచ్చింది. రైతులు గిట్టుబాటు ధర లభిస్తుందని ఎంతో ఆశించారు. అయితే.. వ్యాపారులు మాత్రం క్వింటం ఉల్లికి గరిష్టంగా కేవలం రూ.1,109లు, మధ్యస్థ ధర రూ.860 కనిష్ఠ ధర రూ.505 మాత్రమే రైతుల చేతుల్లో పెట్టారు. ఇదే పరిస్థితి కొనసాగితే తాము ఉల్లి పంటను సాగు చేయలేని పరిస్థితి నెలకొంటుందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. వేరుశనగ కాయలకు ప్రభుత్వం రూ.6,550లు మద్దతు ధర ప్రకటిస్తే కర్నూలు యార్డులో గరిష్టంగా రూ.6,491లు, మధ్యస్థ ధర రూ.5,669లు, కనిష్ఠ ధర రూ.3,070లు మాత్రమే దక్కింది. వాముకు గరిష్ఠ ధర క్వింటానికి రూ.24,440లు, మధ్యస్థ ధర రూ.11,099లు దక్కింది. మొక్కజొన్నలకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.2,250 కాగా, కర్నూలు మార్కెట్‌యార్డులో గరిష్టంగా కేవలం రూ.2,183, మధ్యస్థ ధర రూ.2,154లు, కనిష్ఠ ధర రూ.2,050లు మాత్రమే దక్కింది. కందులకు కూడా ధర పూర్తిగా తగ్గిపోయింది. గత సంవత్సరం ఇదే సమయానికి క్వింటం కందుల ధర రూ.9వేల నుంచి రూ.10వేలు ఉండగా.. ప్రస్తుతం క్వింటానికి గరిష్ఠంగా రూ.7,269లు మాత్రమే దక్కు తుంది. మధ్యస్థ ధర రూ.6,929లు, కనిష్ఠ ధర రూ.2,729లు దక్కింది. శనగలకు గరిష్ఠ ధర రూ.5,749లు, మధ్యస్థ ధర రూ.5,619లు, కనిష్ఠ ధర రూ.4,899లు దక్కింది. మిర్చి వివిధ రకాలకు క్వింటానికి గరిష్ఠంగా రూ.11,439 నుంచి రూ.5,490లు మాత్రమే దక్కింది. కొర్రలకు క్వింటానికి గరిష్ఠంగా రూ.2,029లు, మధ్యస్థంగా రూ.2,019లు, కనిష్ఠ ధర రూ.1,709లు దక్కింది. మినుములకు గరిష్ఠ ధర రూ.7,279లు, మధ్యస్థ ధర రూ.6,911లు, కనిష్ఠ ధర రూ.5,111 పలికింది.

విద్యార్థులందరూ బడిలో ఉండాలి: డీఈవో



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో శామ్యూల్ పాల్

గూడూరు, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): ఒక్క విద్యార్థి కూడా బడి బయట ఉండకూడదని, వారందరూ బడిలో ఉండాలని డీఈవో శామ్యూల్ పాల్ అన్నారు. మంగళవారం డీఈవో గూడూరు మండలంలో పర్యటించి డ్రాపౌట్‌గా ఉన్న విద్యార్థులు పాఠశాలల్లో చేరారా? లేదా? అని తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు జిల్లా పరిషత్ పాఠశాలలో డీఈవో విద్యర్థులతో సమావేశమై మాట్లాడారు. మండలంలో డ్రాపౌట్‌గా ఉన్న 48 మంది విద్యార్థులు తిరిగి ఆయా పాఠశాలల్లో చేరారని తెలిపారు.

ఇంటి నుంచే పౌర సేవలు

- మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభం
- కలెక్టర్ రంజిత్ బాషా

కర్నూలు కలెక్టరేట్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): ఇంటి వద్ద నుంచే పౌరసేవలు వినియోగించుకోవాలని కలెక్టర్ రంజిత్ బాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటి నుంచి బయటకు రావాల్సిన అవసరం లేకుండా ఒకే వాట్సాప్ మెసేజ్‌తో పౌరసేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర అనే నూతన వాట్సాప్ గవర్నెన్స్ వ్యవస్థను ప్రవేశ పెట్టిందని పేర్కొన్నారు. ఈ వేదిక ద్వారా ప్రజలు ప్రస్తుత ధ్రువపత్రాలు, లైసెన్సులు, పన్నులు చెల్లింపులు, బిల్లులు, దేవాలయ దర్శనాలు, పరీక్షల ఫలితాలు వంటి 250కి పైగా సేవలను పొందవచ్చని సూచించారు. జూన్ 12 నాటికి 500 సేవలు, ఏడాది చివరకి వేయి రకాల సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని వివరించారు. జిల్లా ప్రజలు అందరూ వినియోగించుకుని తమకు కావాల్సిన పౌర సేవలను త్వరితగతిన పారదర్శకంగా పొందగలరని సూచించారు.

సెలవుల్లో కలెక్టర్

కలెక్టర్ రంజిత్ బాషా సెలవుల్లో వెళ్లారు. ఈ నెల 15 నుంచి 19 వరకు వ్యక్తిగత సెలవుల్లో ఉండనున్నారు. ఈమేరకు ఇన్‌చార్జి కలెక్టర్‌గా డా.బి.నవ్య బాధ్యతలు నిర్వహించనున్నారు.



నేడు అమీతుమీ

మున్సిపల్ కౌన్సిల్ చైర్ పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం

ఆదోని/ టౌన్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ కౌన్సిల్ చైర్ పర్సన్ వాల్మీకి శాంత భవిష్యత్తు నేడు తేలనుంది. వైసీపీ కౌన్సిలర్లు తమ పార్టీకే చెందిన చైర్ పర్సన్ శాంతపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించారు. బుధవారం సబ్ కలెక్టర్ సమక్షంలో ఎవరికీ ఏ మేరకు కౌన్సిలర్ల మద్దతు ఉందో తేలనుంది.



ఆదోని మున్సిపల్ కార్యాలయం

వైసీపీకే ఆధిక్యం

కౌన్సిల్‌లో మొత్తం 42మంది కౌన్సిలర్లలో ఒకరు టీడీపీ అభ్యర్థి కాగా, 40 మంది వైసీపీ, ఒకరు ఇండిపెండెంట్ అభ్యర్థి ఉన్నారు. అందులో ఒక మహిళా కౌన్సిలర్ ఇటీవల మరణించగా, ఐదుగురు కౌన్సిలర్లు వైసీపీపై అసంతృప్తితో సార్వత్రిక ఎన్నికల అనంతరం బీజేపీకి మద్దతుదారులుగా కొనసాగుతున్నారు. వీరిలో ఒక కౌన్సిలర్ వసీం బల పరీక్షకు ఒక రోజు ముందు హఠాత్తుగా తిరిగి వైసీపీ గూటికి చేరుకున్నారు.

స్పందించని వైసీపీ అధిష్టానం

తన తప్పేమీ లేకపోయినా, అవినీతి ఆరోపణలు రాకున్నా తనపై అవిశ్వాస తీర్మానం ప్రకటించడంపై జగన్నా.. న్యాయం చెప్పన్నా.. అంటూ బ్యానర్ తగిలించుకొని చైర్‌పర్సన్ శాంత రోడ్డుపై 15 రోజుల పాటు నిరసన దీక్ష చేసినా పార్టీ అధిష్టానం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీనితో అవిశ్వాస తీర్మానానికి రెండు రోజుల ముందు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో బీజేపీతో పాటు ఆ పార్టీకు మద్దతుగా ఉన్న కౌన్సిలరులు వీధి సమావేశాలు నిర్వహించి శాంతకు జరుగుతున్న అన్యాయం గురించి ప్రజలకు వివరించారు.

రెండోసారి అవిశ్వాసం

రాష్ట్రంలోనే 160 సంవత్సరాల చరిత్ర ఉన్న ఈ మున్సిపాలిటీలో కౌన్సిల్ చైర్ పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించడం ఇది రెండోసారి. 40 సంవత్సరాల క్రితం చైర్ పర్సన్‌గా ఉన్న విట్టా కిష్టప్పపై మొదటిసారిగా రాచోటి రామయ్య (మాజీ ఎమ్మెల్యే) గ్రూప్ అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించారు. అప్పటి పారిశ్రామిక కుటుంబం టీజీ గ్రూప్ వారి మద్దతుతో అవిశ్వాస తీర్మానం విగిపోయి విట్టా కిష్టప్పనే చైర్మన్‌గా కొనసాగారు.

కౌన్సిలర్లకు విప్ జారీ

కౌన్సిలరులు చేజారి పోకుండా వైసీపీ అధిష్టానం తమ కౌన్సిలర్లకు విప్ జారీ చేసింది. కౌన్సిలర్ వైజీ బాలాజీ వైసీపీ కౌన్సిలరులు అందరికీ స్వయంగా విప్ కాగితాలను అందించారు. బీజేపీకు మద్దతుగా ఉన్న తమ పార్టీకి చెందిన కొందరు కౌన్సిలరులు అందుబాటులో లేకపోవడంతో వారి ఇంటి గోడలకు వాటిని అంటించారు. ఆదోని మున్సిపాలిటీలో రెండోసారి జరగనున్న అవిశ్వాస తీర్మానానికి సంబంధించిన చర్చలు సర్వత్రా ఉత్కంఠం రేకెత్తిస్తున్నాయి.

గుండ్రేవులకు కదలిక



2019 ఫిబ్రవరిలో గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి శిలాఫలకం వేసిన అప్పటి సీఎం చంద్రబాబు

5వ పేజీ తరువాయి

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2019 ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతగా పాదయాత్ర చేసిన జగన్ గుండ్రేవుల జలాశయం నిర్మిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో వైసీపీ గెలిచింది. ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు చేపట్టారు. అదే క్రమంలో తెలంగాణలో జగన్‌కు సన్నిహితంగా ఉన్న కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండడడంతో గుండ్రేవులపై సీమ రైతులకు ఆశలు రెట్టింపు అయ్యాయి. అయితే.. తెలంగాణతో కనీసం చర్చలు జరపకపోగా ఇది అంతర్రాష్ట్ర సమస్య అంటూ జగన్ ప్రభుత్వం అటకెక్కించారు. వైసీపీ హయాంలో ఐదేళ్ల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారింది.

రైతుల్లో చిగురించిన ఆశలు

కూటమి ప్రభుత్వం రావడంతో రైతుల్లో ఆశలు చిగురించాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో గుండ్రేవుల జలాశయం నిర్మించి కర్నూలు, నంద్యాల, కడప జిల్లాల రైతుల కన్నీళ్లు తుడవాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత ఏకరువు పెట్టారు. సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. మూడేళ్లలో ప్రాజెక్టు చేపడుతామని అసెంబ్లీ సాక్షిగా జిల్లా ఇన్‌చార్జి, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టమైన హామీ ఇచ్చారు. అందులో భాగంగానే ఈ ప్రాజెక్టుపై తమ అభిప్రాయాలు చెప్పాలని కోరుతూ సవివర ప్రాజెక్టు రిపోర్టును కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు, కేఆర్ఎంబీలకు పంపించారు. కదలిక రావడంతో సీమ రైతుల్లో ఆశలు రెట్టింపయ్యాయి. కాగా.. వైసీపీ హయాంలో ఐదేళ్ల నిర్లక్ష్యం కారణంగా నిర్మాణం అంచనా వ్యయం రూ.5,500 కోట్లకు పైగా చేరిందని ఇంజనీర్లు తెలిపారు.

35 టీఎంసీలకు పెంచాలని తెలంగాణ ప్రతిపాదన

తమ రాష్ట్రం పరిధిలో ముంపునకు గురయ్యే భూములు పరిహారంపై స్పష్టత ఇవ్వాలని, ప్రాజెక్టుపై ఎలాంటి అభ్యంతరం లేదని కర్ణాటక వివరించినట్లు తెలిసింది. తెలంగాణ రాష్ట్రం మాత్రం గుండ్రేవులను ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టి, సామర్థ్యం 35 టీఎంసీలకు పెంచి.. 20 టీఎంసీలు ఏపీ, 15 టీఎంసీలు తెలంగాణలోని ఆర్డీఎస్ ఉడమ కాలువ ఆయకట్టుకు ఇవ్వాలని ప్రతిపాదించినట్లు తెలిసింది. అధికారికంగా ఏపీ ప్రభుత్వానికి నివేదిక పంపాల్సి ఉంది. అయితే.. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు చర్చలు జరపడం ద్వారా ఈ ప్రాజెక్టు నిర్మాణం ఓ కొలిక్కి వస్తుందని సాగునీటి నిపుణులు అంటున్నారు. కాగా.. సామర్థ్యం 35 టీఎంసీలకు పెంచడం సాధ్యమేనా..? అనే చర్చ జరుగుతోంది.

గుండ్రేవుల జలాశయం 20 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తే ముంపునకు గురయ్యే గ్రామాలు, భూములు (హెక్టార్లల్లో) వివరాలు

వివరాలు	ఏపీ	తెలంగాణ
ప్రభుత్వ భూములు	1,720.40	924.70
ప్రైవేటు భూములు	4,445.74	2,078.54
మొత్తం భూములు	6,166.15	3,003.24
ముంపు గ్రామాలు	8	3
పాక్షికంగా ముంపు గ్రామాలు	4	2

కాయ కాయకూ కవచం

మామిడి సాగులో చాలా ఆటుపోట్లు ఉంటాయి. చేతికి వచ్చిన కాయ చీడ పీడలకు, ఎండ తీవ్రతకూ దెబ్బతినే ప్రమాదం ఉంది. భారీగా పెట్టుబడి పెట్టినా చివరాఖరికి అనుకోని నష్టాలతో రైతులు కుదేలవుతారు. వీటన్నిటికి ఒక చిన్న పరిష్కారంగా కాయ కాయకూ కవర్ విధానం ముందుకు వచ్చింది. ప్రభుత్వం ఉద్యానవనశాఖ ద్వారా ఈ కవర్లను రాయితీపై రైతులకు అందజేస్తోంది.

- మామిడికాయల రక్షణలో కొత్త విధానం
- వేడిమి, చీడపీడల బెడదకు పరిష్కారం
- నాణ్యమైన కాయ దిగుబడి
- ఈ రకం మామిడికి మార్కెట్లో మంచి డిమాండ్



ఏనుగమర్రి గ్రామంలో మామిడికి రైతులు ఏర్పాటు చేసిన కవర్లు

ప్యాపిలి, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): ప్యాపిలి మండలంలో అధికంగా రైతులు మామిడిని సాగుచేస్తున్నారు. ప్యాపిలి, వెంగళాంపల్లి, పోతుదొడ్డి, ఏనుగమర్రి, మాందొడ్డి, కలచట్ల, ఎర్రగుంట్లపల్లి, గుడిపాడు తదితర గ్రామాల్లో రైతులు మామిడి కాయలకు రక్షణ కవర్లు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది ప్రయోగాత్మకంగా కొంత మంది రైతులు కవర్లు ఏర్పాటు చేశారు. వచ్చే ఏడాది అందరు కవర్లను వినియోగిస్తామని మామిడి రైతులు తెలియజేస్తున్నారు. ఈ విధానం వల్ల చీడపీడల బెడద పూర్తిగా తగ్గుతుంది. ఎండ వేడికి కాయ తట్టుకుంటుంది. మంచి రంగుతో దిగుబడులు ఉంటాయి. నిర్వాహణ ఖర్చులు తగ్గుతాయి. ఇతర కాయలతో పోల్చితే ఇలా విడి విడిగా కవర్లు ఏర్పాటు చేసిన కాయల సైజ్ పెద్దగా ఉంటుంది. ఈ నాణ్యత మామిడి ప్రియులను ఇట్టే ఆకర్షిస్తాయని రైతులు చెబుతున్నారు. కవర్లు వినియోగించిన మామిడి కాయలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని రైతులు, అధికారులు తెలుపుతున్నారు.



కవర్ల ఏర్పాటుతో వచ్చిన నాణ్యమైన దిగుబడి

ప్రభుత్వం రాయితీపై కవర్ల పంపిణీ

మామిడి రక్షణకు వాడే కవర్లను ప్రభుత్వం రాయితీపై పంపిణీ చేస్తుంది. మార్కెట్లో ఒక్కో కవరు రూ.2 నుంచి రూ.3 ధర పడుతుంది. అందులో సగం రాయితీకి ప్రభుత్వం అందజేస్తోందని అధికారుల తెలియజేస్తున్నారు. కవర్ల నియోగంపై అవగాహన లేనందున రైతులు ఈ ఏడాది తక్కువగా వినియోగించారని, వచ్చే ఏడాది కవర్లు వినియోగించడానికి అధిక సంఖ్యలో రైతులు ముందుకు వస్తున్నట్లు ఉద్యానశాఖ అధికారులు తెలిపారు.



మంచి దిగుబడి వచ్చింది



రెండు ఎకరాల్లో మామిడి కాయలకు కవర్లు వినియోగించాను. ఇతర చెట్లతో పోలిస్తే కవర్లు ఏర్పాటు చేసిన చెట్లకు మంచి పంట దిగుబడులు వచ్చాయి. ఈ రకం మామిడికి మార్కెట్లో కూడ మంచి ధరలు ఉంటాయి. మామిడి రైతులందరూ కవర్లు వినియోగిస్తే మంచిది.

పుల్లారెడ్డి, మామిడి రైతు, పోతుదొడ్డి, ప్యాపిలి మండలం

రక్షణ కవర్లతో అధిక లాభాలు:



మామిడికి రక్షణ కవర్లు వినియోగించడం వలన అధిక లాభాలు ఉన్నాయి. వేడిమి, చీడపీడల బెడద తగ్గుతుంది. దీంతో రైతులకు నిర్వాహణ ఖర్చులు తగ్గుతాయి. కాయలపై మచ్చలు లేకుండా నాణ్యంగా ఉంటాయి.

-కళ్యాణి, ఉద్యానవనశాఖ అధికారి, ప్యాపిలి

నాటక కళాకారులకు వీరేశలింగం పురస్కారాలు

ప్రభుత్వంచే రాష్ట్రస్థాయి, జిల్లా ప్రతిష్టాత్మక గుర్తింపు



డాక్టర్ రవికృష్ణ



పసుపులేటి రత్నకుమార్



మంతం శంభుప్రసాద్



దాసరి రామసుబ్బయ్య

నంద్యాల కల్చరల్, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏప్రిల్ 16 కందుకూరి వీరేశలింగం జయంతి, తెలుగు నాటక రంగ దినోత్సవం పురస్కరించుకొని నాటక కళారంగంలో చేస్తున్న కృషికి గుర్తింపుగా పలువురు కళాకారులకు కందుకూరి రాష్ట్రస్థాయి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారాలు ప్రదానం చేస్తుంది. పురస్కార గ్రహీతల్లో నంద్యాలకు చెందిన డాక్టర్ గుర్రాల రవికృష్ణ ఒకరు. రవికృష్ణకు విజయవాడలో బుధవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి కందుకూరి విశిష్ట పురస్కారాలను అందజేయనున్నారు. డాక్టర్ గుర్రాల రవికృష్ణకు రాష్ట్రస్థాయి పురస్కారంతో పాటు రూ.లక్ష నగదు, ప్రశంసాపత్రం, అలాగే జిల్లా స్థాయి పురస్కారాలలో నంద్యాల జిల్లాకు చెందిన ప్రముఖ రంగస్థల సంగీత దర్శకుడు పీఎస్ రత్నకుమార్, సీనియర్ రంగస్థల నటులుగా ప్రతిభ కనబరుస్తున్న నంద్యాల జిల్లా గోస్పాడు మండలం దీబగుంట్ల గ్రామానికి చెందిన మంతం శంభుప్రసాద్, బండిఆత్మకూరు మండలం సోమయాజులపల్లెకు చెందిన రామసుబ్బయ్యకు పదివేల రూపాయల నగదు, జిల్లా స్థాయి కందుకూరి విశిష్ట పురస్కారాలను అందుకుంటున్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పురస్కార గ్రహీతలు మాట్లాడుతూ జిల్లా స్థాయి పురస్కారం రావడం చాల సంతోషంగా ఉందన్నారు. ఇందుకు కృషి చేసిన కళారాధన నిర్వాహకులు డాక్టర్ రవిక్రిష్ణ, డాక్టర్ మధుసూదనరావు, కార్యదర్శి ఎస్ఎస్ఆర్ ప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు.

సుశమీంద్రతీర్థులకు భక్తుల నీరాజనాలు

- బంగారు రథంపై ఊరేగిన స్వామివారు
- టీటీడీ నుంచి పట్టు వస్త్రాల సమర్పణ



బంగారు రథంపై విహరిస్తున్న సుశమీంద్రతీర్థులు

మంత్రాలయం, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి పూర్వ పీఠాధిపతి సుశమీంద్రతీర్థులకు భక్తులకు పెద్ద ఎత్తున నీరాజనాలు పలికారు. దేశ నలుమూలల నుంచి సుశమీంద్రతీర్థుల మహాసమారాధన ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు తన పరమ గురువుల బృందావనానికి పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ప్రత్యేక అభిషేకాలు, హారతులు ఇచ్చి బంగారు, వెండి ఆభరణాలతో అలంకరణ చేశారు. వేద పండితుల మంత్రోచ్చరణాలు, మంగళవాయిద్యాల మధ్య సుశమీంద్రతీర్థుల చిత్రపటాన్ని బంగారు రథంలో అధిష్టించి, పీఠాధిపతి మహా మంగళహారతులు ఇచ్చి ఊరేగించారు. అంతకుముందు టీటీడీ చైర్మన్ ఆదికేశవుల నాయుడు నుంచి అధికారికంగా సమర్పించే టీటీడీ పట్టువస్త్రాలను టీటీడీ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్‌రావు, అర్చకులు కేఎస్ గౌరి శంకర్ శర్మ పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మఠం దివాన్ శ్రీనాథ్, సుజీంద్రాచార్, బండాచార్, ధనుష్, ఏఏవో మాధవశెట్టి, మఠం మేనేజర్లు వెంకటేశ్ జోషీ, శ్రీపతాచార్, సురేష్ కోనాపూర్, ఐపీ నరసింహమూర్తి పాల్గొన్నారు.



టీటీడీ నుంచి వచ్చిన పట్టువస్త్రాలను తీసుకువస్తున్న పీఠాధిపతి

కాకతీయ శిల్ప కళా చిత్రానికి విశేష స్పందన



ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందుకుంటున్న చిత్రకారుడు కోటేష్

నంద్యాల కల్చరల్, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): హైదరాబాదులో జరిగిన చిత్రకళా ప్రదర్శనలో తాను చిత్రించిన కాకతీయ శిల్ప కళా చిత్రానికి విశేష స్పందన లభించిందని ప్రముఖ చిత్రకారుడు చింతలపల్లె కోటేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో టార్చ్, కళాయజ్ఞం బృందంతో హైదరాబాదులోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీ శిలా నిశబ్దం పేరిట జరిగిన చిత్రకళా ప్రదర్శనలో తన చిత్రానికి మంచి స్పందన వచ్చిందన్నారు. ఈనెల 12, 13, 14 తేదీల్లో నిర్వహించిన ఈ ప్రదర్శనలో 50మంది ప్రముఖ చిత్రకారులు, చిత్రకారిణిలు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

జీవితమే వారికి ఒక నాటకం..!

- ప్రోత్సాహకాలకు ఎదురుచూస్తున్న నాటకరంగ కళాకారులు
- కూటమి ప్రభుత్వంలో ఉగాది, కందుకూరి పురస్కారాలపై హర్షం
- నేడు తెలుగు నాటకరంగ దినోత్సవం



బాలనాగమ్మ పౌరాణిక నాటకంలోని ఓ దృశ్యం

కర్నూలు కల్చరల్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): 'అవిగో వినరా ఆ చప్పట్లు.. ఆధ్వని తరంగాలే కదురా ఆకలిగొన్న కళాజీవికి పంచభక్ష్య పరమాన్నాలు' అంటాడు ప్రముఖ సినీ కవి ఆత్రేయ. నాటకమేదైనా, పాత్రలేవైనా అందులో లీనమై జీవించే కళాకారులకు నాటకం చివర ప్రేక్షకులు కొట్టే చప్పట్లే గొప్ప సత్కారాలుగా భావిస్తుంటారు. జిల్లాలో ఆధునిక కాలంలో 1940 దశకం నుంచి నాటకరంగం తన ఉనికిని చాటుకుంటోంది. అప్పట్లో ఉమ్మడి జిల్లాలోని నంద్యాల, పత్తికొండ ప్రాంతాల్లో టెంట్లు వేసి నాటకాలు నెలల కొద్దీ ఆడేవారు. పద్య నాటకరంగానికి జిల్లా పెట్టింది పేరు. అల్లాబకాష్, వెల్దుర్తి వెంకటనర్సునాయుడు, రజనీబాయి, సింహం లక్ష్మీనారాయణ, బిక్కి కృష్ణ వంటి ఎందరో మహనీయులు జిల్లా నాటకరంగ ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో చాటి చెప్పారు. ఒకప్పుడు సురభి నాటక సమాజాలు సినిమా సెట్టింగ్‌లను తలపిస్తూ ప్రేక్షకులను అలరింపజేసేవి. కానీ నేడు అరకొరగా ప్రదర్శనలు ఇస్తున్నాయి. సీఎం నారా చంద్రబాబునాయుడు నాటక రంగానికి కూడా నందులు ప్రవేశపెట్టారు. అలా 2010లో నంద్యాల టౌన్ హాలులో, 2017లో కర్నూలు టీజీవీ కళాక్షేత్రంలో నంది నాటక పోటీలు జరిగాయి. రాష్ట్రంలో తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కళాకారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఇటీవల ఉగాది రోజున జిల్లాకు చెందిన పలువురు సీఎంతో పురస్కారాలు అందుకున్నారు. ఆధునిక తెలుగు నాటకరంగంలో తొలి నాటకకర్త, తొలి దర్శకుడు, తొలి ప్రదర్శనకారుడైన కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినాన్ని 2007నుంచీ తెలుగు నాటక దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. కందుకూరి జయంతిన రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో కందుకూరి పురస్కారాలు జిల్లాకు చెందిన ఐదుగురు కళాకారులు బుధవారం విజయవాడలో జరిగే కార్యక్రమంలో అందుకోనున్నారు.

నంది నాటకపోటీలపై ఆసక్తి

రాష్ట్రంలో నాటక కళాకారులు ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే నంది నాటక పోటీలను వైసీపీ ప్రభుత్వం విస్మరించింది. టీడీపీ ప్రభుత్వ హయాంలో నాటి సీఎం చంద్రబాబునాయుడు సినీ కళాకారులతోపాటూ, నాటక రంగ కళాకారులకు నంది బహుమతులు ప్రవేశ పెట్టారు. దీంతో రాష్ట్రంలో ఈరంగాన్ని నమ్ముకొన్న వేలాది మందికి ఉపాధి లభించింది. కళాకారులే కాకుండా, సెట్టింగులు వేసేవారు, మేకప్ ఆర్టిస్టులు, రవాణా సహాయకులు తదితరులకు పరోక్షంగా పని లభిస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో కొన్ని ప్రైవేటు నాటక సమాజాలు మాత్రమే నాటకాలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రోత్సహిస్తున్నాయి. ఈఏడాది ఉగాది పురస్కారాలతో మొదలైన రంగస్థల కళాకారుల ప్రోత్సాహకాలు కందుకూరి పురస్కారాలు సేదదీరుస్తున్నాయి.

తెలుగు నాటకరంగ దినోత్సవం ఆవిర్భావం ఇలా..

తొలి నాటక సమాజాన్ని స్థాపించిన వీరేశలింగం పంతులు జయంతి రోజున నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2001లో తెలుగు నాటక దినోత్సవం నిర్వహించారు. 2007 మార్చిలో రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేస్తూ 2007 ఏప్రిల్ 16న తొలిసారిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా తెలుగు నాటక దినోత్సవం నిర్వహించారు. అప్పటి నుంచి ఏటా కందుకూరి జయంతి రోజున కందుకూరి రాష్ట్ర, జిల్లా పురస్కారాలు అందజేస్తూ కళాకారులను ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో ఐదుగురు కళాకారులకు ఒక్కొక్కరికీ రూ. లక్ష చొప్పున, జిల్లా స్థాయిలో ఐదు మందికి ఒక్కొక్కరికీ రూ.10వేలు, ప్రశంసాపత్రాలు అందజేస్తున్నారు. అలాగే తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా అనేక ప్రాంతాల్లో నాటక ప్రదర్శనలు, సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తున్నారు.

జిల్లాస్థాయిలో కందుకూరి పురస్కార గ్రహీతలు వీరే..

రాష్ట్ర ప్రభుత్వం తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన ఐదుగురు కళాకారులకు బుధవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 'కందుకూరి పురస్కారాలు' మంగళవారం సాయంత్రం ప్రకటించింది. జిల్లా స్థాయిలో ప్రకటించిన ఈ పురస్కారాల్లో ప్రముఖ హార్మోనిస్టు ఎర్రమ పాండురంగయ్య, రంగస్థల నటులు జీవీ శ్రీనివాసరెడ్డి, గాండ్ల లక్ష్మన్న, రంగస్థల నటీమణులు ఎంఆర్ రాధిక, రామదుర్గం వనారస్ మంజుల అందుకుంటున్నారు. టీజీవీ కళాక్షేత్రంలో కళాకారులుగా రాణిస్తున్న వీరిని కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య అభినందించారు.

ప్రభుత్వ చేయూత అవసరం

నాటక రంగ పురోభివృద్ధికి ప్రభుత్వం చేయూత ఎంతో అవసరం. ఇది ఒకరిద్దరి వల్ల అయ్యేది కాదు. రాష్ట్రంలో కొన్ని నాటక పరిషత్‌లు నాటక పోటీలు నిర్వహిస్తూ ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. అందుకే నాటకం జీవించే ఉంది. ఇక ప్రభుత్వం వల్ల నాటక రంగానికి విస్తృత స్థాయిలో ప్రచారం, ప్రాచుర్యానికి అవకాశాలు ఉంటాయి. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రత్యేకంగా థియేటర్లు నాటక ప్రదర్శనలకు అందుబాటులో ఉంటాయి. తెలుగు నాటకాలకు ఆ పరిస్థితి లేదు. ప్రభుత్వం ప్రతినెలా నాటక ప్రదర్శనలకు అవకాశాలు కల్పించాలి.

- పత్తి ఓబులయ్య, నాటక దర్శకుడు, కళారత్న అవార్డు గ్రహీత

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

శిరివెళ్ల, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందినట్లు ఎస్ఐ చిన్న పీరయ్య తెలిపారు. వివరాలు.. ఆళ్లగడ్డ మండలం పేరాయిపల్లెకి చెందిన దివాకర్‌రెడ్డి(37) అనే వ్యక్తి సోమవారం రాత్రి బైక్‌పై నంద్యాలకు వెళ్తున్నాడు. శిరివెళ్ల మండలం గోవిందపల్లె సమీపంలో గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో దివాకర్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మంగళవారం మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ట్రాలీ ఆటో ఢీ.. యువకుడి మృతి

బనగానపల్లె, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలుకూరుకి చెందిన చాకలి మస్తాన్(23)ను ట్రాలీ ఆటో ఢీ కొట్టి మృతిచెందినట్లు ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు. వివరాలు.. గ్రామానికి చెందిన శీలయ్య బంధువు బాలాజీతో కలిసి టంగుటూరులో పనులు ముగించుకొని బైక్‌పై వస్తున్నాడు. చెరువుపల్లె గ్రామం దాటాక ఎదురుగా వస్తున్న ట్రాలీ ఆటో వచ్చి ఢీకొట్టింది. మస్తాన్, బాలాజీకి తీవ్రగాయాలయ్యాయి. నంద్యాల ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మస్తాన్ మృతిచెందాడు. మృతుడి తల్లి లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆటో ఢీకొని ఒకరు..

కర్నూలు క్రైం, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): నగరంలోని కోడుమూరు రహదారి వైజంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మంగళవారం సాయంత్రం వీకర్‌సెక్షన్ కాలనీకి చెందిన మహేశ్వరరెడ్డి(44) బైక్‌పై పెద్దపాడు నుంచి బళ్లారిచౌరస్తా వైపు వస్తున్నాడు. వై.జంక్షన్ వద్ద ఓ ఆటో అతివేగంగా వచ్చి అతడి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో పాటు అదే రోడ్డులో వెళ్తున్న ట్రాలీ ఆటోతో పాటు రోడ్డుపక్కన నిలిచి వున్న మరో ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మహేశ్వరరెడ్డికి తీవ్ర గాయాలు పాలయ్యాడు. ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.

ట్రాక్టర్ చక్రానికి చీర చుట్టుకొని..

కర్నూలు క్రైం, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): తాలుకా పోలీస్‌స్టేషన్ పరిధిలో సుంకేసుల రోడ్డులో జరిగిన రోడ్డుప్రమాదంలో ఓ మహిళ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు.. రాజోలికి చెందిన సుగుణమ్మ అనే మహిళ తన భర్త శేఖర్‌తో కలిసి కర్నూలుకు మంగళవారం వచ్చింది. ఆటోలో తిరిగి రాజోలికి బయలుదేరింది. ఎదురుగా ఇసుక ట్రాక్టర్ వేగంగా వచ్చింది. ఆటోలో ప్రయాణిస్తున్న సుగుణమ్మ చీర ట్రాక్టర్ టైర్‌కు చుట్టుకుంది. దీంతో ఆమెను ట్రాక్టర్ కొద్ది దూరం వరకు ఈడ్చుకెళ్లింది. భర్త శేఖర్ భార్యను కాపాడేప్రయత్నం చేసినా ఫలితంలేకపోయింది. ఈ ప్రమాదంలో ఆమె మృతిచెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. తాలుకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ ఆత్మహత్య

బనగానపల్లె, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన షాహిరా (32) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మంగళవారం జరిగింది. బనగానపల్లె పట్టణానికి చెందిన మాబూసాహెబ్, నూర్జహాన్ కూతురు షాబీరాను 10 ఏళ్ల క్రితం బనగానపల్లె పట్టణానికి చెందిన రఫీ అను వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా భార్యాభర్తల మధ్య గొడవలున్నాయి. ఈ నేపథ్యంలోనే పట్టణంలోని రాంభూపాల్‌నగర్‌లోని ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో షాహిరా ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చస్తున్నట్లు ఎస్ఐ దుగ్గిరెడ్డి తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో జరిమానా

రుద్రవరం, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన ముగ్గురికి ఆళ్లగడ్డ జేఎంఎఫ్‌సీ జడ్జి ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమానా విధించినట్లు ఎస్ఐ వరప్రసాద్ మంగళవారం తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే కేసు నమోదు చేస్తామన్నారు.

కిరాణ దుకాణం దగ్ధం

బనగాన పల్లె, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని యాగంటిపల్లె రహదారిలోని షిరిడి సాయిబాబా ఆలయం ఎదురుగా ఉన్న మహేశ్వరి అనే మహిళకు చెందిన కిరాణ దుకాణం మంగళవారం దగ్ధమైపోయింది. దాదాపు రూ. 3లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితురాలు వాపోయింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం జరిగిందా లేక గుర్తుతెలియని అగంతకులు నిప్పు పెట్టారా తేలాల్సి ఉంది. పోలీసులు విచారణ జరిపి న్యాయం చేయాలని బాధితురాలు కోరుతున్నారు.

దాడి కేసులో నిందితుల అరెస్టు



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

కర్నూలు క్రైం, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో డీమార్టు వెనక టీడీపీ కార్యాలయంపై దాడిచేసిన కేసులో నిందితులు ప్రభాకర్ నాయుడు, కాశీ, రహంతుల్లా, సలాంఖాన్‌లను పోలీసులు అరెస్టు చేశారు. డీఎస్పీ బాబు ప్రసాద్, సీఐ మధుసూదన్‌గౌడు, ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. నిందితులు టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన శేఖర్‌గౌడు, మరికొంత మందిని వేటుకొడవళ్లు, కత్తులతో చంపేందుకు ప్రయత్నించారని డీఎస్పీ తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

హుండీ చోరీ కేసులో ఇద్దరు..

మంత్రాలయం, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పరమాన్‌దొడ్డితండా గ్రామంలో మారెమ్మదేవాలయంలోని హుండీ చోరీ కేసును మాధవరం ఎస్ఐ విజయకుమార్ ఛేదించాడు. ఈ నెల 13వ తేదీన ఆలయంలో హుండీని చోరీకి పాల్పడటంపై పూజారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైన విషయం తెలిసిందే. పెద్దకడుబూరు మండలం చిన్నతుంబళం గ్రామానికి చెందిన చిన్న ఈరన్న, కౌతాళం మండలం ఉరుకుందుకి చెందిన జోగి లక్ష్మన్న అనే ఇద్దరు హుండీని ధ్వంసం చేసి అందులో ఉన్న రూ.2వేల నగదును దోచుకెళ్లారు. చోరీకి పాల్పడిన సమయంలో ఉపయోగించిన వస్తువులతో పాటు ఇద్దరిని సుంకేశ్వరి క్రాస్ రోడ్డు వద్ద మంగళవా రం అరెస్టుచేసినట్లు ఎస్ఐ విజయకుమార్ తెలిపారు. వీరిని ఎమ్మిగనూరు కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. చోరీ జరిగిన రెండు రోజుల్లోనే కేసును ఛేదించడంతో సీఐ రామాంజులు మాధవరం ఎస్ఐ, సిబ్బందిని అభినందించారు.

అనుచిత వ్యాఖ్యల కేసులో ముగ్గురు..

కర్నూలు క్రైం, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆయన సతీమణి, కుమారుడిపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో గుంటూరు పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. గూడూరుకు చెందిన పుష్పరాజ్, ఉదయ్‌కిరణ్, ఫయాజ్‌ను అదుపులోకి తీసుకుని గుంటూరుకు తరలించినట్లు తెలిసింది.

పోక్సో కేసు నమోదు

డోన్ టౌన్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): డోన్ అర్బన్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం పోక్సో కేసు నమోదైందని అర్బన్ సీఐ ఇంతియాజ్ బాషా తెలిపారు. వివరాలు.. డోన్ పట్టణంలో ఓ తొమ్మిదేళ్ల బాలిక తన దగ్గరి బంధువు సోమవారం కొత్త బట్టలు కొనిస్తానని చెప్పి బైక్‌పై బాలికను పట్టణ శివారుకు తీసుకెళ్లాడు. అక్కడ బాలికపై లైంగిక దాడి చేశాడు. అనంతరం ఆబాలికను ఇంటికి తీసుకొచ్చి వదిలి వెల్లాడు. జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేసింది. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

జపాన్ పర్యటనకు కర్నూలు ఎస్పీ

కర్నూలు క్రైం, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ మే నెలలో జపాన్ పర్యటనకు వెళ్లనున్నారు. మే 4వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఎస్పీ జపాన్ పర్యటన ఖరారైంది. సొంత కార్యక్రమాల మీద ఈ పర్యటన ఖరారు చేసుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్పీకి సెలవులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

రాయలసీమ కళలకు కాణాచి

- మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్
- కళాకారులకు ప్రోత్సాహం అవసరం: బీసీ రాజారెడ్డి
- 12 మంది కళాకారులకు కందుకూరి అవార్డులు ప్రదానం
- ఘనంగా తెలుగు నాటకరంగ దినోత్సవం



మాట్లాడుతున్న టీజీ వెంకటేష్



సత్యహరిశ్చంద్ర నాటకంలోని ఓ సన్నివేశం



శ్రీకృష్ణ రాయబారం నాటకంలోని ఓ దృశ్యం

కర్నూలు కల్చరల్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ కళలకు కాణాచి అని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ అన్నారు. మంగళవారం రాత్రి నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి, తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీ వెంకటేశ్, గౌరవ అతిథులు బనగానపల్లె అరుణభారతి అధ్యక్షుడు బీసీ రాజారెడ్డి, ప్రముఖ వైద్యుడు బి. శంకరశర్మ, ఆంధ్రజ్యోతి ఉమ్మడి జిల్లా బ్రాంచ్ మేనేజర్ ఆకుల లక్ష్మణ్, బ్యూరో ఇన్‌చార్జి గోరంట్ల కొండప్ప జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం వారు కందుకూరి వీరేశలింగం పంతులు చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. టీజీ వెంకటేశ్ మాట్లాడుతూ రాయలసీమ కళలకు కాణాచి అని అన్నారు. చల్లా నవీన్‌కుమార్ తనను కలిసి టీజీవీ కళాక్షేత్రంలో సత్య హరిశ్చంద్ర నాటకం వేస్తున్నామని ఆహ్వానించారని, ఆయన ప్రదర్శన తిలకించేందుకు ప్రత్యేకంగా వచ్చానని అన్నారు. కొత్తగా నాటకాలు వేస్తున్న చల్లా నవీన్‌కుమార్, కేవీ రమణ భవిష్యత్తులో మరింత రాణించాలని ఆకాంక్షించారు.

మరో అతిథి బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో కవులు, కళాకారులు ఉన్నా వారికి ప్రోత్సాహం అందడం లేదని, తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారుల పాత్ర చాలా కీలకంగా పని చేసిందని అన్నారు. డాక్టర్ బి. శంకరశర్మ మాట్లాడుతూ నూతన కళాకారులు నాటకంపట్ల మక్కువతో కళారంగంలో ప్రవేశించడం అభినందనీయమని చెప్పారు. సమావేశానికి అధ్యక్షత వహించిన టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ యువ కళాకారులకు టీజీ కళాక్షేత్రం ప్రోత్సాహం ఇస్తుందని అన్నారు.

కళాకారులు, కందుకూరి పురస్కార గ్రహీతలకు సత్కారం...

సత్య హరిశ్చంద్ర నాటక కళాకారులు చల్లా నవీన్‌కుమార్ నాయుడు, ఎంఆర్ రాధిక, హార్మోనిస్టు ఎర్రమ పాండురంగయ్య, అలాగే శ్రీకృష్ణ రాయబారం నాటకం ప్రదర్శించిన జీవీ శ్రీనివాసరెడ్డి, కేవీ రమణ, కె. బాలవెంకటేశ్వర్లు, హార్మోనిస్టు బలరాంలను మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్, బీసీ రాజారెడ్డి, డాక్టర్ బి. శంకరశర్మ, ఆకుల లక్ష్మణ్ ఘనంగా సత్కరించారు. అలాగే టీజీవీ కళాక్షేత్రం ప్రకటించిన కందుకూరి అవార్డులు సంగీత గురువులు పీజీ వెంకటేశ్వర్లు, జేఎం రాజశేఖర్‌రాజు, లక్ష్మన్న, కేశవులు,టి.ఎస్. ధనుంజయ్, పి. రామలింగం, ఎన్ రామకృష్ణారెడ్డి, జే. మహేశ్వరయ్య, బందేగౌడ, బలరాం నాయుడు, చల్లా నరసింహనాయుడు, కేవీ నాగప్పలకు అందజేసి వారికి శాలువ, జ్ఞాపిక, పూలదండలతో సత్కరించారు. ఈ సందర్భంగా అరుణభారతి సంస్థ తరపున బీసీ రాజారెడ్డి కళాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీజీవీ కళాక్షేత్రం ప్రతినిధులు మహమ్మద్ మియా, ఇనాయతుల్లా, పి. రాజారత్నం, సంగా ఆంజనేయులు, వాల్మీకి రాముడు, గాండ్ల లక్ష్మన్న, ఆంధ్రజ్యోతి బ్యూరో ఇన్‌చార్జి గోరంట్ల కొండప్ప, సోమశంకర్‌రెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

అటెండెన్స్‌ను తారుమారు చేశారు..

- మంత్రి లోకేశ్‌కు ఓ ఆఫీస్ సబార్డినేట్ ఫిర్యాదు

కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): 2023 మార్చి వరకు సంవత్సరం పాటు కర్నూలు ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో ఆఫీసు సబార్డినేట్‌గా పని చేశానని, తన బయోమెట్రీ హాజరును తారుమారు చేసి అన్యాయం చేశారని నగరంలోని ఆరోరా నగర్‌కు చెందిన షేక్ మహబూబ్ బాషా, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌కు ఫిర్యాదు చేశారు. 2022 సెప్టెంబరులో బయోమెట్రీ హాజరును తారుమారు చేస్తూ అప్పటి ఐ-హాస్పిటల్ సూపరింటెండెంట్ 26 రోజులు పని చేసిన 20 రోజుల వేతనం ఇచ్చారని పబ్లిక్ గ్రీవెన్స్ రిసిడెన్సి సిస్టమ్ (పీజీఆర్ఎస్)లో మంత్రికి ఫిర్యాదు చేశారు. అప్పటి సూపరింటెం డెంట్ తనపై కల్పిత మెమో జారీ చేసి ఫోర్జరీ రికార్డులు పెట్టి జీతం రాకుండా చేశారని మాన్యువల్ అటెండెన్స్‌లో టాపయింగ్ చేసి అన్యాయం చేశారన్నారు. తనకు కోవిడ్‌కు సంబంధిత జీతం జమ చేయాలని ఉద్యోగం రాకుండా అప్పటి సూపరింటెండెంట్ అడ్డుకుంటున్నారని, ఫిర్యాదులో వివరించారు. ఈ నెల 9న ఐటీ మంత్రికి ఫిర్యాదు చేయగా.. డీఎంఈ ద్వారా కర్నూలు కలెక్టరేట్‌కు సమాచారం అందింది.

స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టుల భర్తీకి జీవో విడుదల

కర్నూలు ఎడ్యుకేషన్/నంద్యాల ఎడ్యుకేషన్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల బోధనకు ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 240 పోస్టులు డీఎస్సీ ద్వారా భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఖాళీలను గుర్తించింది. ప్రతి 10 మంది ఉన్న దివ్యాంగుల పాఠశాలల్లో వారికి ప్రత్యేక శిక్షణనిచ్చే స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఉండలంటూ ఆయా ఖాళీలను ప్రభుత్వం గుర్తించింది, వాటిని డీఎస్సీ ద్వారా భర్తీ చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. అందులో ప్రైమరీ లెవల్లో 110 ఎస్జీటీ పోస్టులు, సెకండరీ లెవల్లో 130 స్కూల్ అసిస్టెంట్ పోస్టులను సృష్టిస్తూ వాటిని డీఎస్సీ ద్వారా భర్తీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఆటిజం సహా, మానసిక వైకల్యం కల్గిన వారికి విద్యను బోధించేలా ఈ ప్రత్యేక ఉపాధ్యాయులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం చేస్తూ జీవోను విడుదల చేసింది.

పలు రైళ్లు రద్దు

వద్దికెర, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో కొన్ని రైళ్లను రద్దు చేసినట్లు రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. తిరుపతి- గుంతకల్లు 57403 నెంబరుగల రైలు ఈ నెల 16 నుంచి మే 18 వరకు, గుంతకల్లు నుంచి తిరుపతికి వెళ్లే 57404 నెంబరు గల రైలు బుధవారం నుంచి మే 19వరకు రద్దు చేసినట్లు తెలిపారు. అలాగే తిరుపతి నుంచి కదిరి దేవరపల్లె 57405 నెంబరు గల రైలు ఈ నెల 15 నుంచి మే 16 వరకు, అలాగే కదిరి దేవరపల్లె-తిరుపతి 57406 రైలు ఈ నెల 15 నుంచి మే 17 వరకు రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

30లోపు ఈకేవైసీ చేసుకోవాలి

కర్నూలు కలెక్టరేట్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): రేషన్ కార్డులోని ఈకేవైసీ పూర్తి చేయనివారు ఏప్రిల్ 30లోపు పూర్తి చేసుకోవాలని డీఎస్‌వో రాజా రఘువీర్ తెలిపారు. ఇంకాను 1,82,991 యూనిట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈకేవైసీ పూర్తికానీ వ్యక్తి పేరు ఈపోస్ మెషిన్ నందు రెడ్ మార్కులో సూచించబడి ఉంటుంది. ఎండీయూ, వీఆర్వో, సమీప సచివాలయం, డీలర్ వద్ద ఈకేవైసీ చేయించుకోవచ్చన్నారు.

పెద్దయ్యపై దాడి చేసిన వారిని శిక్షించాలి



మాట్లాడుతున్న వాల్మీకి సంఘం నాయకులు

కర్నూలు కలెక్టరేట్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): వాల్మీకి బోయ సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు పెద్దయ్యనాయుడుపై దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలని వాల్మీకి సంఘం నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం వాల్మీకి సేవా సంస్థ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన కృష్ణకాంత్ ప్లాజాలోని కారు పార్కింగ్‌లో పెద్దయ్య కారు పార్కింగ్ చేయరాదని వెంకటసుబ్బయ్య, రాజశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి హెచ్చరించారు. అంతేగాక ఆయనను కులంపేరుతో దూషించడంతో పాటు చంపడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారని తెలిపారు. వెంకటసుబ్బయ్య, రాజశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డితో పెద్దయ్యకు ప్రాణహాని ఉందని, త్వరలో ఎస్పీని కలిసి వారిపై ఫిర్యాదు చేస్తామని సంఘం నాయకులు తెలిపారు. కుబేరస్వామి, బేతంకృష్ణుడు, తలారీ కృష్ణ నాయుడు, కుంపటి కృష్ణ, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇన్‌చార్జి పీపీగా ప్రకాష్ రెడ్డి

కర్నూలు లీగల్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): కర్నూలు ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు ఇన్‌చార్జి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వై. ప్రకాష్ రెడ్డిని నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఈయన ప్రస్తుతం కర్నూలు నాల్గవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పని చేస్తున్నారు. ఈ పదవితో పాటు ఎస్సీ, ఎస్టీ కోర్టు స్పెషల్ పీపీగా కూడా ఆయన బాధ్యతలు నిర్వహిస్తారు.

జిల్లా హౌసింగ్ పీడీగా చిరంజీవి

కర్నూలు రాజ్‌విహార్ సర్కిల్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి) : జిల్లా గృహ నిర్మాణ సంస్థ పీడీగా టి. చిరంజీవి నియమితులయ్యారు. మంగళవారం ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే. విజయానంద్ జీవో.నెం.713 జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ కాగా, అందులో గత కొంత కాలంగా ఖాళీగా ఉన్న చిరంజీవిని ఈ స్థానానికి బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. గతంలోనూ చిరంజీవి హౌసింగ్ పీడీగా పని చేసిన అనుభవం ఉంది. ప్రస్తుతం ఇన్‌చార్జి హౌసింగ్ పీడీగా ఉన్న అజయ్ కుమార్ తన మాతృ సంస్థ హెచ్ఎన్ఎస్ఎస్‌లో విధులు నిర్వహించనున్నారు.

ప్లాట్‌ఫారాలన్నీ రైతులకే..

- వ్యాపారులకు ఇచ్చేదే లేదు
- సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ జయలక్ష్మి
- వ్యాపారుల్లో మొదలైన గుబులు



ప్లాట్‌ఫారాలపై వ్యాపారులు నిల్వ చేసిన మిర్చి నిల్వలు

కర్నూలు అగ్రికల్చర్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): రూ.లక్షలు ఖర్చు పెట్టి కర్నూలు మార్కెట్ యార్డులో రైతులు పండించిన పంట ఉత్పత్తులను నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేసిన ప్లాట్‌ఫారాలను వ్యాపారులు కైవసం చేసుకుంటుండటంపై రైతుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తం అయ్యాయి. తాము తెచ్చిన పంట ఉత్పత్తులను మండుటెండల్లో నిల్వచేస్తున్నా పట్టించుకోకుండా వ్యాపారులకు ప్లాట్‌ఫారా లను కేటాయించడంపై ఇదేమీ దారుణమంటూ కొన్ని రోజులుగా రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై ఆంధ్రజ్యోతిలో మంగళవారం 'వ్యాపారికి అండ.. రైతుకు ఎండ' అనే శీర్షికన ప్రచురితమైన కథనం కలకలం రేపింది. కర్నూలు మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ జయలక్ష్మి స్పందించారు. యార్డులో ఏర్పాటు చేసిన ప్లాట్‌ఫారాలన్నీ రైతులకు సంబంధించిన పంట ఉత్పత్తులు నిల్వ చేసుకోవడానికేనని స్పష్టంచేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యాపారులకు వాటిని కేటాయించడం జరగదని స్పష్టం చేశారు. మిర్చి యార్డులో రైతులు తమ పంట ఉత్పత్తులను ప్లాట్‌ఫారాలపై నిల్వ చేసుకోవడానికి ఆసక్తి చూపడం లేదని, అందువల్లనే వ్యాపారస్థులు తాత్కాలికంగా కొనుగోలు చేసిన మిర్చిని నిల్వ చేసుకుంటున్నారనీ వివరణ ఇచ్చారు. ఇకపై రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్లాట్‌ఫారాలపైన వారి పంట ఉత్పత్తులను నిల్వ చేసుకుని అమ్ముకునేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

వీఆర్వోల బదిలీ

కోడుమూరు, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్యాలకుర్తి గ్రామంలోని పొలం విషయంలో హైమావతి అనే మహిళ నుంచి అధిక మొత్తంలో డబ్బు వసూళ్లు చేయడంతో పాటు లైంగికంగా వేధించిన ఘటనపై ఎట్టకేలకు ఉన్నతాధికారులు స్పందించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు వీఆర్వోలపై ఎట్టకేలకు బదిలీ వేటు వేశారు. కోడుమూరు మండలం పులకుర్తిలో విధులు నిర్వహిస్తున్న వీఆర్వో నారాయణను మంత్రాలయం మండలం మంచర్ల గ్రామానికి బదిలీ చేశారు. కోడుమూరులో విధులు నిర్వహిస్తున్న పరమేశ్వరుడును దేవనకొండ మండలం గుండ్లకొండ గ్రామానికి, ప్యాలకుర్తి గ్రామంలో వీఆర్వోగా పని చేస్తున్న వెంకట్రాముడును నందవరం మండలం ముగతి గ్రామానికి బదిలీ చేశారు. కోడుమూరు డీటీ రామాంజనేయులను ఎమ్మిగనూరుకు బదిలీ చేశారు. డిప్యూటీ తహసీల్దార్ బదిలీ వెనక ఎవరి హస్తం ఉంది. అందులోని ఆంతర్యం ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారింది.

మెరిట్ జాబితా విడుదల

కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోనిపట్టణ ఆరోగ్య కేంద్రాల్లోని ఫార్మాసిస్టు గ్రేడ్-2, ల్యాబ్ టెక్నీషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్, లాస్ట్ గ్రేడ్ సేలియస్ (ఎల్‌జీఎస్) పోస్టుల మెరిట్ లిస్టును ఎన్ఐసీ వెబ్‌సైట్‌లో విడుదల చేశామని, డీఎంహెచ్‌వో డా.పి.శాంతికళ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16వ తేదీ జాబితాను వెబ్‌సైట్‌లో ఉంచామని, అభ్య ర్థులు ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 11వ తేదీ డీఎంహెచ్‌వో కార్యాలయంలో లిఖిత పూర్వకంగా తెలియజేయాలని వెల్లడించారు.



WANTED

బాలమద్దిలేటి & సన్స్ హేర్ & బ్యూటీసెలూన్ A/c లో పనిచేయుటకు వర్కర్స్ కాలవెను. సెల్: 98854 46126, 88974 76747. జీతం : 18,000, రూము సౌకర్యం కలదు.

AJL-236373

ఆర్మీలో ఉద్యోగాలు

ఆర్మీలో GD, ట్రేడ్‌మెన్, టెక్నికల్, క్లర్క్ కలవు. అ:10th/ ఇంటర్, వ:17 1/2 నుండి 21, వ్రాత పరీక్ష తెలుగు/ ఇంగ్లీష్, అప్లయి చివరి తేది: ఏప్రిల్ -20. స్టార్ డిఫెన్స్ అకాడమి, నంద్యాల, సెల్: 87908 44959 (SINCE 1999)

AJL-236372

CHANGE OF NAME

I,**Dudekula.Mahaboob Basha** (Old Name) S/o. Dudekula Gore Saheb, H.No-3-132, Tatipadu (V), Jupadu Bunglow (Md), Nandyal (Dt)- 518412, A.P., hereby declare that henceforth I have changed my name from **Dudekula. Mahaboob Basha** to **Molla. Mahaboob Basha** (New Name) S/o.Molla Gore Saheb

AJL-236308

PASSPORT MISSING

I, CHAKRAVARAM TARA SANKARA RAJU S/o.C.SESHAMA RAJU, R/o.H.No:87-1356-8, Saraswathi Nagar, Near Nandyal Checkpost, Kallur Mand, Kurnool dist - 518003, AP., have lost my Indian Original passport bearing No:**E6617957.** while I was lost by travelling from C.Camp center to Nandyal Checkpost, kurnool on 07.04.2025 Two Wheeler Vehicle No. AP39SJ5967, If anyone found please inform to the above address Contact No.**9492851905**

AJL_236418

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర: **7382114647.**

AJA- 227139

FOR ADVERTISEMENTS CONTACT.
Cell: 99854 11369

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి



ఆంధ్రజ్యోతి

ప్రకటనల కోసం సంప్రదించండి.

మీ స్నేహితులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులకు తక్కువ ఖర్చుతో ఆంధ్రజ్యోతిలో ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలియజేయండి.

99854 02121

అవినీతి అధికారిని తొలగించాలి

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేంద్ర నాయుడు



మాట్లాడుతున్న మహేంద్ర నాయుడు

కర్నూలు అర్బన్, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): అవినీతి పాల్పడుతున్న ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ భాస్కర్‌రెడ్డిని వెంటనే విధుల నుంచి తొలగించాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేంద్ర నాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద ప్రజలకు ఉచితంగా అందించాల్సిన ఆరోగ్యశ్రీ వైద్య సేవల్లో అడుగడుగునా అక్రమాలు జరుగుతున్నాయని, ఆధారాలతో ప్రభుత్వానికి ఫిర్యాదు చేశామని అన్నారు. దీనిపై సీఎం, మంత్రులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. జిల్లా కోఆర్డినేటర్‌గా పని చేస్తున్న భాస్కర్‌రెడ్డిని వెంటనే రీకాల్ చేసి ఆయనపై విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. కోడుమూరు నియోజకవర్గం ఇన్‌చార్జి అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ గతంలో భాస్కర్ రెడ్డి కార్పొరేషన్‌లో వైద్యాధికారిగా పని చేసిన సమయంలో అక్రమాలకు పాల్పడి కోట్లాది రూపాయలు వెనకేసుకున్నాడని ఆరోపించారు. ఈ సమావేశంలో ఎస్సీసెల్ జిల్లా చైర్మన్ సీహెచ్ బజారన్న, మైనార్టీ చైర్మన్ ఖాజా హుస్సేన్, సయ్యద్ ముర్షద్ పీర్ ఖాదీర్ పాల్గొన్నారు.

ఎస్సీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

ఓర్వకల్లు, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఎస్సీ కులాలు బ్యాంకు రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. ఎస్సీ కులాల వారికి ఆర్థిక సాయం మంజూరు కోసం అర్హులైన లబ్ధిదారులు ఓబీఎంఎంఎస్ వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 14 నుంచి మే 10వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

కర్నూలు ఎడ్యుకేషన్, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): స్థానిక గణేష్ నగర్‌లోని హరిజోన్స్ ఇంటర్నేషనల్ ప్లేస్కూల్‌లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డేను చైర్మన్ ప్రదీప్ కుమార్, డైరెక్టర్ పావని ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వేసవి సెలవులో చిన్నపిల్లలపై తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. డైరెక్టర్ పావని మాట్లాడుతూ నేటి మార్పులకు అనుగుణంగా నూతన విద్యావిధానంలో విద్యనందించడం సంతోషదాయకమన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

ఓర్వకల్లు, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారి 40పై నన్నూరు బస్‌స్టేజీ సమీపాన ద్విచక్ర వాహనాన్ని మంగళవారం కారు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఎంబాయి గ్రామానికి చెందిన భార్యాభర్తలు బోయ శ్రీనివాసులు, మల్లేశ్వరి ద్విచక్ర వాహనంపై కర్నూలు వెళ్తుండగా.. వెనుక వైపు నుంచి కారు ఢీకొనడంతో కింద పడి శ్రీనివాసులు, మహేశ్వరికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108లో కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కమిషనర్‌ను కలిసిన రాష్ట్ర దిశ కమిటీ సభ్యుడు

కర్నూలు న్యూసిటీ, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షక దిశ కమిటీ సభ్యుడు పేరుపోగు చిన్న పవన్‌కుమార్ కార్పొరేషన్ కమిషనర్ రవీంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం నగర పాలక కార్యాలయంలో కమిషనర్ సభ్యుడిని శాలువా కప్పి సత్కరించారు.



పవన్‌కుమార్‌కు పూలమొక్క అందజేస్తున్న కమిషనర్

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కార్మిక సంఘం నాయకుడు నాగన్న

ఓర్వకల్లు, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): ఉపాధి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగన్న, మండల నాయకుడు రామస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని లొద్దిపల్లె గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను వారు పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనలో భాగంగా పూడిచర్ల సభలో ఉపాధి పెండింగ్ బిల్లులను రెండు రోజుల్లో మంజూరు చేస్తామని ప్రకటించారని, అయితే.. ఇంత వరకు డబ్బులు విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాగరాజు, లక్ష్మీదేవి, మద్దిలేటి ఉన్నారు.

ఉపనయనానికి పేర్లు నమోదు చేసుకోవాలి

కర్నూలు కల్చరల్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): నగర బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో, బ్రాహ్మణ బాలురకు ఉచిత ఉపనయనం (ధర్మోపనయనం)నకు ఆసక్తిగల బ్రాహ్మణ కుటుంబాలు వారి పేర్లను నమోదు చేసుకోవాలని నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సందేల్ చంద్రశేఖర్, చల్లా నాగరాజ శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శంకర జయంతి సందర్భంగా మే 2న నగరంలో సంకల్‌బాగ్ లోగల హరిహర క్షేత్రంలో ఈకార్యక్రమం ఉంటుందని వారు పేర్కొన్నారు. ఆసక్తిగల బ్రాహ్మణులు తమ పిల్లల పేర్లను హరిహర క్షేత్రంలో రోజూ ఉదయం 9నుంచి మధ్యాహ్నం 11 గంటలకు, తిరిగి సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8గంటల మధ్య నమోదు చేసుకోవచ్చని వివరించారు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది
జె. వెంకటేశ్వర్లు గారి ప్లాటుకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోవటం జరిగినది. సర్వే నెం: 19, ప్లాటు నెం : 74-ఎ, ఇంటి నుండి ఆటోలో రైతుబజారు కు వెళుతుండగా పడిపోయినది. దొరికినవారు క్రింది అడ్రసును సంప్రదించగలరు. జె.వెంకటేశ్వర్లు, కర్నూలు.
సెల్: 83414 23456

NEWS PAPER ADVERTISMENT FOR CHANGE OF NAME OF SON
MUSANI VENKATESWARLU presently at village Mukkamalla, post Mukkamalla,tk kailakuntla, dist Kurnool,state A.P, pin code 518165, have changed my son name from MUSHANI HARSHA VARDHAN REDDY to MUSANI HARSHA VARDHAN REDDY video Affidavit dated_before name & place of the court

వాహనాల తనిఖీ

సి.బెళగల్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన సి.బెళగల్‌లో ఎస్‌ఐ తిమ్మారెడ్డి మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘించిన ద్విచక్ర వాహనాదారులకు జరిమానా విధించారు. ఈసందర్భంగా ఎస్‌ఐ తిమ్మారెడ్డి మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

గాలి వాన బీభత్సం

● దెబ్బతిన్న పంటలు ● ఆందోళనలో రైతులు

ఓర్వకల్లు, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): గాలి వాన బీభత్సం రైతులకు తీరని నష్టం మిగిల్చింది. సోమవారం తెల్లవారుజామున ఈదురు గాలులతో కూడిన భారీ వర్షానికి అరటి, మామిడి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. కాపు వచ్చిన పంట నేలపాలైంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మామిడి పూత కళకళలాడటంతో కౌలు రైతులు రూ.లక్షలు వెచ్చించి కౌలుకు తీసుకున్నారు. అయితే



రాలిన మామిడికాయలు ఏరుతున్న కూలీలు



కాల్వలో నేలవాలిన మొక్కజొన్న పంట

అకాల వర్షం తీవ్ర నష్టం మిగిల్చింది. మండలంలోని కాల్వ, హుసేనాపురం, కాల్వబుగ్గ గ్రామాల్లో కురిసిన గాలీవాన బీభత్సంతో రూ.20 లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న పంట చేతికొచ్చే సమయంలో దాదాపు దాదాపు 60 ఎకరాల్లో పంట మొత్తం నేలపాలైంది. బోరు బావుల కింద సాగు చేసిన పంటలు దెబ్బతిన్నాయి. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

రైతులను ఆదుకోవాలి



నేను 8 ఎకరాల్లో అరటి పంట సాగు చేశా. చెట్లకు అరటి గెలలు కూడా ఉన్నాయి. చేతి కొచ్చే సమయానికి గాలి వానకు పంట మొత్తం నేలపాలైంది. ఎకరాకు రూ.లక్షల్లో ఖర్చు చేశాం. పంటపై చేసిన అప్పులు ఎలా తీర్చాలో దిక్కుతోచడం లేదు.

- వెంకటేశ్వర్లు, రైతు

ప్రతి ఏడాది ఇదే పరిస్థితి

ప్రతి ఏడాది ఏప్రిల్ మాసంలో భారీ వర్షం, ఈదురుగాలులతో తాము తీవ్రంగా నష్టపోతున్నాం. గాలి వానకు చేతికొచ్చిన మామిడి కాయలు నేలపాలయ్యాయి. కూలీ లతో రాలిపోయిన మామిడిని వేరుతున్నాం. తమను ప్రభుత్వం ఆదుకోవాలి.

- షేక్షావలి, రైతు

గాలి వానకు తీవ్రంగా నష్టపోయాం



గాలి వాన బీభత్సంతో బోరు బావుల కింద సాగు చేసిన పంటలన్నీ నేలపాల య్యాయి. నేను అరటి, మొక్కజొన్న పంటలు సాగు చేశాను. అయితే.. పం టపై పెట్టుబడులు కూడా రూ.లక్షల్లో పెట్టాను. తీవ్రంగా నష్టపోయాను.

- సలాం, రైతు

కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి

ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి



మాట్లాడుతున్న సత్యనారాయణ

కర్నూలు న్యూసిటీ, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం 1996ను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కార్మికులకు ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్స్‌కు సంబంధించి నిధులను కేటాయిస్తామని ఉపముఖ్యమంత్రి హామీ నెరవేరలేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్. మునెప్ప, నాయకులు చంద్రశేఖర్, కురువకృష్ణ, రేణుక, ఇమాంబీ, శివకృష్ణ, పార్వతి పాల్గొన్నారు.

'పురమిత్ర'ను సద్వినియోగం చేసుకోండి

కర్నూలు న్యూసిటీ, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): పుర మిత్ర యాప్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేషన్ కమిషనర్ రవీంద్రబాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక సమస్యల ఫిర్యాదులు, వివిధ రకాల పన్నుల చెల్లింపులు వంటి అనేక రకాల సేవలను పౌరులు తమ మొబైల్ నుంచే సులువుగా పొందవచ్చన్నారు. అదే విధంగా మనమిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ సైతం ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. 9552300009 నెంబర్ ద్వారా వాట్సాప్‌లో పలురకాల సేవలు పొందగలరని కమిషనర్ పేర్కొన్నారు. పన్ను చెల్లింపులు, ఫిర్యాదులు, దరఖాస్తులు, పరిశుభ్రం, ప్రజారోగ్యం, నీటి సరఫరా, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్, రెవెన్యూ వంటి సేవల కోసం కార్యాలయాల చుట్టూ పౌరులు తిరగాల్సిన అవసరం లేదన్నారు. నగర ప్రజలు పురమిత్ర యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

గరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు

కర్నూలు కల్చరల్, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): పాతనగరంలోని శ్రీపేట రామాలయంలో కొనసాగుతున్న ఆలయ శతాబ్ది వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం నాలుగోరోజు స్వామివారికి గరుడ వాహన సేవ నిర్వహించారు. స్వామి ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఆసీనింపజేసి, పాతనగరంలోని వీధుల్లో ఊరేగించారు. అంతకు ముందు స్వామివారికి ఉత్సవాల రోజువారి కార్యక్రమాల్లో భాగంగా వేకువ జామున సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఏకాంత శ్రీరామచంద్రుని మూల విరాట్టును శ్రీ వేంకటేశ్వర స్వామి అలంకరణ చేశారు. బ్రహ్మోత్సవ హోమం, పుణ్యాహవాచనం తదితర కార్యక్రమాలను కడప ఉత్తరాది మఠం మఠాధికారి పండిత విద్యానిధి ఆచార్య జరిపించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. సా యంత్రం చిన్నారులకు సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మహిళా సదస్సులో 17వ వార్డు కార్పొరేటర్ కైప పద్మలతారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పగడాల హరిణి, చంద్రమౌళిని రామాయణంలో మహిళల పాత్ర గురించి వివరించారు. కార్యక్రమంలో వసుధ, లక్ష్మి, విజయ, సవిత, జాహ్నవి, మాళిగి పావని, అర్చన, హరిప్రియ, చంద్రిక, పద్మ, మాధురి పాల్గొన్నారు.

వేసవి క్రీడాశిక్షణకు దరఖాస్తులు

కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): జిల్లాలో వేసవి క్రీడాశిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు మంగళవారం తెలిపారు. నగరంలో, జిల్లాలో వివిధ క్రీడాంశాలలో శిక్షణ జరుగుతుందన్నారు. 1.5.2025 నుంచి 31.5.2025 వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. సీనియర్ క్రీడాకారులు, పీఈటీలు, ఎన్‌ఐఎస్ సర్టిఫికేషన్ కోర్సు వారు ఈ నెల 17లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. వివరాల కోసం 9000493408, 955376800లను సంప్రదించాలన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు: ఏవో

సి.బెళగల్, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి మల్లేష్‌కుమార్ విత్తన దుకాణాల యజమానులను హెచ్చరించారు. మంగళవారం సి.బెళగల్‌లో విత్తన దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు బిల్లులను తప్పనిసరిగా ఇవ్వాలని, దుకాణం యజమానులు స్టాక్ వివరాలను నోటీసు బోర్డులో నమోదు చేయాలన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు



విద్యార్థులను సన్మానించిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు

కోడుమూరు రూరల్, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి అన్నారు. మంగళవారం కళాశాలలో ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను శాలువతో సత్కరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థి దూదేకుల షమీనా (982) ఎంపీసీ విభాగంలో జిల్లా రెండో ర్యాంకు సాధించడం ఎంతో గర్వకారణమని అన్నారు. అదేవిధంగా మిగతా విభాగాల్లో లలిత, షబానా, సురేంద్ర జూనియర్ ఇంటర్‌లో మంజు నాథ్, శిరీష, అశోక్, నబి రసూల్ మంచి మార్కులతో కళాశాలకు పేరు తీసుకవచ్చారని ప్రశంసించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శారద, శంకరయ్య, హేంద్రాడ్స్ పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణను ఉపసంహరించుకోవాలి

కోడుమూరులో ముస్లింల భారీ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

కోడుమూరు, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): వక్ఫ్ సవరణను ఉపసంహరించుకోవాలని కోరుతూ కోడుమూరు పట్టణంలో ముస్లింలు మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం చేరుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుభాహన్ మాట్లాడుతూ దేశంలోని వక్ఫ్ బోర్డు ఆస్తులను దోచుకోవడానికి కేంద్ర సవరణ బిల్లు తీసుకొస్తే ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా మద్దతు ఇవ్వడం దారుణన్నారు. ఇప్పటికైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు వక్ఫ్ సవరణ బిల్లుపై మరోసారి ఆలోచించి కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల వలే అసెంబ్లీలో సవరణ బిల్లుకు వ్యతిరేకంగా తీర్మాణం చేసి కేంద్రానికి పంపించాలని కోరారు. నిరసన అనంతరం తహసీల్దార్ వెంకటేష్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు ఆఫీజ్ అజీమ్‌సాబ్, ఫారూక్, మహమ్మద్ ముస్తాఫా, మౌలానా రహంతుల్లా, షఫీ అమీర్, ఖాజా, ఇక్బాల్, అబ్దుల్, ఇంతియాజ్, గఫూర్‌మియా, సుభాన్ పాల్గొన్నారు.

అట్టహాసంగా బండలాగుడు పోటీలు



కె.నాగులాపురంలో బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు సురేష్

గూడూరు ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కె.నాగులాపురంలో సుంకులాపరమేశ్వరి అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా మంగళవారం రాష్ట్రస్థాయి న్యూకేటగిరి విభాగం బండలాగుడు పోటీలు అట్టహాసంగా జరిగాయి. ఈ పోటీలను టీడీపీ మండల అధ్యక్షుడు సురేష్ ప్రారంభించారు. ఇందులో కొత్తకోట చెందిన ఎద్దులు మొదటి విజేతగా నిలిచి రూ.50వేలు, రెండో విజేతగా రేమట ఎద్దులు రూ.40 వేలు, మూడో విజేత పచ్చర్ల ఎద్దులు రూ.30 వేల నగదు కైవసం చేసుకున్నాయి. విజేతలైన ఎద్దుల యజమానులకు శ్రీరామసీడ్స్ వారు నగదు బహుమతి అందజేశారు. అలాగే నాలుగో విజేతగా కైరవాడి ఎద్దులు గెలుపొందగా.. దాత మండల టీడీపీ అధ్యక్షుడు జే.సురేష్ రూ.20వేలు, ఐదో విజేత రుద్రవరం ఎద్దులు గెలుపొందగా రైతు సంఘం నాయకుడు గోపాల్‌రెడ్డి రూ.10 వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామాంజనేయులు, మండల టీడీపీ అధ్యక్షుడు సురేష్, నాయకులు సుంకన్న, తిరుపాల్, రైతులు పాల్గొన్నారు.

సి.బెళగల్: మండలంలోని క్రిష్ణదొడ్డి గ్రామంలో కొండపైన వెలసిన కోనవేంకటేశ్వరస్వామి జాతరను పురస్కరించుకొని మంగళవారం బండలాగుడు పోటీలను దేవాలయ కమిటీ పెద్దల అధ్యక్షతన నిర్వహించారు. బండలాగుడు పోటీలకు 9 జతలు ఎద్దులు పాల్గొన్నాయి. దేవాలయ కమిటీ పెద్దలు మొదటి బహుమతి రూ. 40 వేలను కంచుపాడు గద్వాల జిల్లా వృషభాలు గెలుచుకున్నాయి. రెండో బహుమతి రూ. 30వేలను కర్నూలు జిల్లా తాండ్రపాడుకు చెందిన వరలక్ష్మి వృషభాలు గెలుపొందాయి. మూడో బహుమతి రూ.20వేలను దైవందిన్నెకు చెందిన నల్లారెడ్డివృషభాలు దక్కించుకున్నాయి. నాలుగో బహుమతి రూ.10 వేలను గద్వాల జిల్లా ఉత్తనూరు మద్దిలేటి వృషభాలు గెలిచాయి. బండలాగుడు పోటీల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా స్థానిక ఎస్‌ఐ, పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.



క్రిష్ణదొడ్డిలో బండను లాగుతున్న ఎద్దులు

నేటి నుంచి క్లస్టర్‌లో
డ్రోన్‌పై ఉచిత శిక్షణ

కర్నూలు అర్బన్, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): తిహాన్ ఫౌండేషన్ ఐఐటీ హైదరాబాద్ సహకారంలో కర్నూలు డీఎం ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి డ్రోన్‌పై ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు. క్లస్టర్ యూనివర్సిటీలో ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు బూట్ క్యాప్ డ్రోన్ టెక్నాలజీపై శిక్షణా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఎస్సీ కులానికి చెందిన 50 మంది విద్యార్థులకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

భళిరా.. భైరవా !

● భైరవ ఢీకొడితే దిమ్మతిరగాల్సిందే
● విజయాలు సాధిస్తున్న పొట్టేలు



పోటీలో తలబడుతున్న భైరవ (ఫైల్)

కోడుమూరు రూరల్, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): ఆ పొట్టేలు ముద్దుపేరు భైరవ. బలిష్టమైన శరీరం, వాడియైన కొమ్ములు దాని సొంతం. భైరవ పోటీకి దిగితే ప్రత్యర్థికి దిమ్మతిరగాల్సిందే. ఏడాది కాలంలో 20చోట్ల పోటీకి దింపితే 14 విజయాలు భైరవ ఖాతాలో ఉన్నాయి. కోడుమూరు మండలంలోని ముడుమలగుర్తికి చెందిన కురువ రవి ఓ పందెం పొట్టేలు పెంచుతున్నాడు. దానిని ఏడాది క్రితం కర్నాటక రాష్ట్రం, రాయచూరు సమీపంలోని నల్లతవాడ అనే గ్రామంలో రూ.75 వేలకు కొనుగోలు చేశాడు. పొట్టేలుకు భైరవ అనే పేరు పెట్టాడు. భైరవ పోటీలో ఉంటే ఏదో ఒక స్థానం తప్పనిసరి. ముడుమలగుర్తి, బూడిదపాడు, పొన్నకల్, పోలకల్, మారందొడ్డి, నాగలాపురం, కోడుమూరు తెలంగాణలోని తక్కశిల, కాశాపురం తదితర చోట్ల వేడుకలకు ఏర్పాటుచేసిన పోటీలో భైరవ విజయాలను కైవసం చేసుకుంది. ఇందులో మొదటిస్థానం 7, రెండోస్థానం 4, మూడోస్థానంలో 3 విజయాలు ఉన్నాయి. పోటీలో భైరవ తెగువను చూసిన కొందరు ఇటీవల రూ. లక్షకు కొనుగోలు చేయడానికి వచ్చారు. అయితే విజయాలు సాధిస్తున్న పొట్టేలును అమ్మబోనని యజమాని చెప్పాడు.

పొట్టేలుపై ప్రత్యేక శ్రద్ధ: పందెం పొట్టేలు సంరక్షణపై రవితో పాటు ఆయన సోదరుడు సురేష్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. భైరవకు ఆహారంగా ఉలువలు, జొన్నలు, సజ్జలు, వేరుశనగ విత్తులు వంటివి ఇస్తున్నారు. ఇందుకోసం నెలకు రూ.3 వేలు ఖర్చు చేస్తున్నారు. అలాగే వారానికోమారు పొలం దగ్గర నీటిట్యాంకులో పొట్టేలును ఈత కొట్టిస్తున్నారు. పోటీలకు ప్రత్యేక వాహనంలో తరలిస్తున్నారు.

తాగునీటి పథకానికి వీడని గ్రహణం

● నిర్మాణం పూర్తి గాని ఓవర్ హెడ్ ట్యాంక్
● నీటి కోసం ఇబ్బంది పడుతున్న ప్రజలు

గూడూరు ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): గూడూరు నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూ.54 కోట్లతో చేపట్టిన తాగునీటి పథకానికి గ్రహణం వీడటం లేదు. దీంతో నిర్మాణం పూర్తి గాక తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 2011లో గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ నుంచి నగర పంచాయతీగా ఏర్పాటు చేశారు. దాదాపు ముప్పై వేల జనాభాకు తాగు నీరు అందించేందుకు అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో తాగునీటి పథకానికి రూ.54 కోట్లు మంజూరు చేసింది. అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో పనులు ముందుకు సాగకపోవడంతో నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. సుంకేసుల జలాశయం నుంచి పైపులైను ఏర్పాటు చేసి పట్టణంలోని పడమర బీసీ కాలనీలోని సంప్‌కు నీరు చేర్చాలి. అక్కడ శుద్ధి చేసి నీటిని ప్రజలకు సరఫరా చేయాలి. అయితే ఫిల్టర్ బెడ్ పనులు పూర్తి కాలేదు. పట్టణంలోని ఎస్సీ కాలనీ ఒకటి, తిమ్మగురుడు స్వామి ఆలయం సమీపంలో ఒకటి, ప్యాలకుర్తి రహదారిలో ఒకటి మొత్తం మూడు ట్యాంకులు ఒక్కొక్కటి ఐదు లక్షల లీటర్ల సామర్థ్యంతో చేపట్టగా నిర్మాణ దశలో నిలిచిపోయాయి. ఇవి పూర్తయితే ప్రజలకు శాశ్వత తాగునీటి ఎద్దడి తీరడంతో పాటు నగర ప్రజలకు శుద్ధ జలం అందుతుంది. అయితే ఆ దిశగా పనులు ముందుకు సాగడం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నిధులు మంజూరు చేయించి పథకం పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



నిలిచిపోయిన ట్యాంక్ పనులు

తాగునీటి పథకాన్ని పూర్తి చేయాలి



గూడూరు పట్టణంలో నిలిచిపోయిన తాగునీటి పథకాన్ని త్వరగా పూర్తి చేయాలి. వేసవి దృష్ట్యా ఎక్కడ నీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి.

- మోహన్, సీపీఎం
మండల కార్యదర్శి, గూడూరు

నేడు రక్తదాన శిబిరం

ఆలూరు, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): తండ్రిప్రేమ మినిస్ట్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు పాస్టర్ జాన్ వెస్లీ మంగళవారం తెలిపారు. పట్టణంలోని హత్తిబెళగల్ రోడ్డు ఎస్టీ హాస్టల్ ఎదురుగా ఏర్పాటు చేస్తున్నామని ఆదోనికి చెందిన గోపీ చారిటబుల్ బ్లడ్ సెంటర్ నిర్వహిస్తుందని, దాతలు 9398525338 నంబర్లో సంప్రదించాలని కోరారు.

స్థలం చూపించండి

మద్దికెర, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపల్లి గ్రామంలో తమకు స్థలం చూపించాలని ఎస్సీ కాలనీవాసులు అంజనేయులు, చిప్పగిరి గోవిందు, మల్లయ్య, గోవిందప్ప కోరారు. మంగళవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. సర్వే నెం. 848లో 12 ఎకరాల పొలంలో


వినతి పత్రం ఇస్తున్న గ్రామస్థులు

కొన్నేళ్ల కిందట ఎకరా భూమి కొనుగోలు చేశామన్నారు. తమకు కొలతలు చూపాలని పలుమార్లు సర్వే అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన తహసీల్దార్ హుశేన్‌సాహేబ్ సర్వేయర్‌చే కొలతలు వేయించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కొత్తపల్లి రంగస్వామి ఉన్నారు.

వైభవంగా దేవర


దేవరలో పాల్గొన్న భక్తులు

దేవనకొండ, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గద్దెరాళ్ల మారెమ్మ నెల దేవర మంగళవారం వైభవంగా జరిగింది. భక్తులు మొక్కులు సమర్పించుకున్నారు. అయితే నిర్వాహకులు సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు.

పత్తికొండలో..


సాంబశివారెడ్డిని సన్మానిస్తున్న నిర్వాహకులు

పత్తికొండ టౌన్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కుమ్మరివీధి పెద్దమ్మవ్వ దేవర మంగళవారం వైభవంగా నిర్వహించారు. కాలనీవాసులు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు చెక్కాగోపాల్, సుమంతయ్య, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, మాజీ సర్పంచ్ సోమశేఖర్‌ను నిర్వహకులు సన్మానించారు.

అంబేడ్కర్‌ను అవమానించిన ప్రభుత్వం


మాట్లాడుతున్న మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు

ఆదోని అగ్రికల్చర్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆయనను అవమానించిందని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గుడిసె మహానంది కేవీపీఎస్ డివిజన్ నాయకుడు తిక్కప్ప విమర్శించారు. మంగళవారం మున్సిపల్ మైదానంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. 30 ఏళ్లగా ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రభుత్వమే నిర్వహించేదని, కూటమిలో బీజేపీ చేరడంతో, రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కూటమి భాగస్వామ్యమైన తెలుగుదేశం కూడా ఇందుకు వత్తాసు పలకడం దుర్మార్గమన్నారు. మరకట్టు కృష్ణ, యేసేపు, రాజు, బసాపురం ఈరన్న, వెంకటేష్ కుమార్, రవి, వెంకటరాముడు పాల్గొన్నారు.

నాలుగు నెలలుగా అందని వేతనాలు


పనులకు వెళ్లి వస్తున్న కూలీలు

తుగ్గలి, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): పనులు చేసి నాలుగు నెలలైనా వేతనాలు అందడం లేదని ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చెన్నంపల్లి, పగిడిరాయి, శభాష్‌పురం తదితర గ్రామాల్లో ఉపాధి పనులకు వందల సంఖ్యలో కూలీలు పనులకు వెళ్తున్నారు. అయితే పనుల వద్ద వసతులు కల్పించడం లేదని, వేతనాలు ఊసేలేదని రాలేదంటున్నారు.

పేదల్లో వెలుగు నింపిన మహనీయులు

మద్దికెర, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): మహనీయులు జ్యోతిరావు పూలే, అంబేడ్కర్, జగ్జీవన్ రావు, విన్సెంట్ ఫెర్రర్ పేదల జీవితాల్లో వెలుగులు నింపారని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్ అన్నారు. మంగళవారం


గంగాధర్‌ను సన్మానిస్తున్న హరిప్రసాద్ యాదవ్

మద్దికెర గ్రామానికి చెందిన విడపనకల్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర్‌ను సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ విద్యార్థులకు మంచి పాఠాలు బోధించారనీ గుర్తు చేశారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

నాటు కిక్కు

- మద్దికెర, తుగ్గలి మండలాల్లో యథేచ్ఛగా సారా తయారీ
- ఫొటోలకే పరిమితమైన 'నవోదయం'
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్, పోలీసు సిబ్బంది


కొండల్లో సారా తయారీ స్థావరం

ప్రకటనలకే పరిమితమైన నవోదయం 2.0

సారా నియంత్రణకు రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన నవోదయం 2.0 ప్రకటలకే పరిమితమైందని విమర్శలున్నాయి. తయారీదారులకు కౌన్సెలింగ్ ఇచ్చి, ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించకుండా ఉత్తుత్తి ప్రచారం చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు కేవలం ప్రభుత్వానికి నివేదికలు పంపడానికి ఫొటోల కోసమే హంగామా చేస్తున్నట్లు గ్రామస్థులు అంటున్నారు.

పత్తికొండ, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ కేంద్రం పత్తికొండలో సారా గుప్పుమంటోంది. ఎక్సైజ్ అధికారులు నవోదయం పేరుతో హంగామా చేస్తూ, పట్టించుకోవడం లేదని, పోలీసులు అడ్డుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

పట్టణం, పల్లెల్లో యథేచ్ఛగా విక్రయం..

పత్తికొండ పట్టణంతోపాటు మండల కేంద్రాలు పల్లెల్లో సారా విక్రయిస్తుండటంతో మందుబాబులు సారా తాగుతూ చిన్న వవయస్సులోనే కిడ్నీ, లివర్ వ్యాధులతో చిన్నవయసులోనే ప్రాణాలు కోల్పోతున్నారు. నాటుసారా వ్యసనానికి బానిసలుగా మారి కుటుంబపెద్దలు మృత్యువాత పడుతుండడంతో ఆకుటుంబాలు వీధినపడుతున్నాయి. మద్దికెర, తుగ్గలిమండలాల్లో తయారీదారులు రైళ్లద్వారా ఇతరజిల్లాలకు నాటు సారాను తరలిస్తుంటారు. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బెల్లం ఊటను ధ్వంసం చేసి సారాను వదిలేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

యథేచ్ఛగా తయారీ..

పత్తికొండ ఎక్సైజ్ కార్యాలయం పరిధిలో పత్తికొండ, తుగ్గలి, మద్దికెర మండలాల్లో సారా తయారీకేంద్రాలు ఉన్నాయి. పత్తికొండ మండలం పెండ్లిమాన్‌తండా, మర్రిమాన్‌తాండా, జెఎం తండా, బుగ్గతండా అలాగే తుగ్గలి మండలం జాఫ్లాతండా, గుల్లాలతండా, లక్ష్మీతాండా, రోళ్లపాడు తండా, ఎల్లమ్మగుట్టతండా, సూర్యతండా,, చెరువతండాతోపాటు రాంపల్లి, తుగ్గలి గ్రామాల్లో సారా తయారీకేంద్రాలు ఉన్నాయి. మద్దికెర మండలం మద్దికెర, కొత్తపల్లి, మదనంతపురం, బొల్లవానిపల్లెలో సారా తయారీకేంద్రాలు ఉన్నాయి.

ఇతర జిల్లాలకు సరఫరా..

మద్దికెర మండలంలోని ఒక సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు దశాబ్దాలుగా సారా తయారీ ఆధారంగా జీవిస్తున్నారు. వీరు తయారుచేసిన సారాను ఇతర జిల్లాలకు రైలులో తరలిస్తున్నట్లు సమాచారం. తుగ్గలి మండలం రాంపల్లి, తుగ్గలి గ్రామాల తయారీదారులు రైళ్లలో రవాణా చేస్తున్నారు. తండాల్లో తయారుచేసే సారాను సమీప గ్రామాల్లో విక్రయిస్తున్నారు. ప్లాస్టిక్ పాకెట్లలో 400 ఎం.ఎల్. సారాను రూ.50కు, లీటర్ బాటిల్ రూ.100 నుంచి రూ.200 వరకు విక్రయి స్తారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న చీప్ లిక్కర్ కంటే అతి తక్కువ ధరకే దొరుకుతుండటంతో ఆటోడ్రైవర్లు, మెకానిక్‌లు, కూలీలు సారాతో ప్రాణాలు కోల్పోతున్నారు.

దాడులపై ముందస్తు సమాచారం..

సారా స్థావరాలపై దాడులు చేసే సమయంలో కొందరు ఎక్సైజ్ సిబ్బంది సారా తయారీదారులకు ముందస్తు సమాచారం ఇస్తున్నట్లు సమాచారం. దీంతోనే తయారీదారులు దాడులు జరిగే సమయానికి పరారవుతున్నారు. ఎక్సైజ్, పోలీసు అధికారులకు మామూళ్లు అందుతున్నందునే ఇలా అవుతోందని పలువులు చర్చించుకుంటున్నారు. అధికారులు సారా నిర్మూలనకు కృషి చేయాలని కోరుతున్నారు.

సారా నిర్మూలనకు కృషి చేస్తున్నాం



సారా నిర్మూలనకు పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నాం. సారా స్థావరాలపై దాడులు చేస్తూ కేసునమోదు చేస్తున్నాం. వీటితో పాటు బైండోవర్ నమోదు చేస్తున్నాం. నవోదయం 2.0 ద్వారా సారా తయారీదారుల్లో మార్పుకు అవగాహన కల్పి స్తున్నాం. **- విశ్వేశ్వరరావు, ఎక్సైజ్ సీఐ, పత్తికొండ**

శభాష్ నిర్మల..

- సన్మానించిన జేసీ, సబ్ కలెక్టర్
- ఆంధ్రజ్యోతి కథనాలతో కదిలిన అధికారులు


నిర్మలను సన్మానించిన జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్

ఆదోని రూరల్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): శభాష్ నిర్మల, బాగా చదువుకో నీ చదువు బాధ్యత తహసీల్దార్‌దేనని, ఎప్పటికప్పుడు తహసీల్దార్‌కు తెలియజేయాలని జాయింట్ కలెక్టర్ నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్ అన్నారు. మండలంలోని పెద్దహరివాణం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన నిర్మల ఇంటర్‌లో 966 మార్కులు తెచ్చుకోవడంతో మంగళవారం సన్మానించారు. 2023 జూన్‌లో బాలిక చదువు ఆగిపోవడాన్ని గమనించిన ఆంధ్రజ్యోతి ప్లీజ్ మా అమ్మకు మీరైనా చెప్పండి' శీర్షికన కథనాన్ని ప్రచురించింది. నాటి జిల్లా కలెక్టర్ సృజన విద్యార్థినిని తన ఛాంబర్‌కు పిలిపించుకొని ఆస్పరి కస్తూర్బా పాఠశాలలో ఇంటర్ బైపీసీలో చేర్పించిన విషయం విదితమే. కురువ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప,తహసీల్దార్ శివరాముడు, డీటీ పెద్దయ్య, సిబ్బంది పాల్గొన్నారు

నేడు కౌన్సిల్ ప్రత్యేక సమావేశం

ఆదోని టౌన్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని బుధవారం ఉదయం 10.30 నిమిషాలకు నిర్వహిస్తు న్నట్లు కమిషనర్ కృష్ణ మంగళవారం తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా సబ్ కలెక్టర్ వ్యవహరిస్తారని, గుర్తింపు కార్డు ఉన్న కౌన్సిలర్లు అరగంట ముందుగా మొదటి గేటు నుంచి రావాలని సూచించారు. కార్యాలయంలోకి వాహనాలను అనుమంతిమని, హైస్కూల్ మైదానంలో పార్కింగ్ చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

బందోబస్తుపై కమిషనర్, సీఐ చర్చలు

ఆదోని టౌన్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ ఛైర్ పర్సన్‌పై బుధవారం అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో టూ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి మంగళవారం రాత్రి మున్సి పల్ కమిషనర్ కృష్ణతో చర్చించారు. కౌన్సిల్ హాల్ లోకి కౌన్సిలర్లను మాత్రమే అనుమతించాలని, ప్రధాన అధికారులు మినహా,


చర్చిస్తున్న సీఐ, కమిషనర్

ఇతర సిబ్బందికి కూడా అనుమతి ఇవ్వరాదని నిర్ణయించారు. పనుల మీద కార్యాలయానికి వచ్చే ప్రజలకు సమావేశం ముగిసే వరకు కార్యాలయంలోకి ప్రవేశం కల్పించడం లేదన్నారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు.

నేటి నుంచి ఉరుసు

చిప్పగిరి, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): భంభం బాబా (సయ్యద్ షా సుల్తాన్ మోహిద్దీన్ ఖాద్రీ) 116వ ఉరుసు బుధవారం నుంచి ప్రారంభమవుతుందని పీఠాదిపతి డాక్టర్ సయ్యద్ అరిఫద్దీర్ ఖాదిరి తెలిపారు. 16వన గంధం, 17న ఉరుసు ఉంటాయని చెప్పారు.

మతోన్మాదంపై పోరాటమే జార్జి రెడ్డికి నివాళి


జార్జిరెడ్డి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

ఆదోని అగ్రికల్చర్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): మతోన్మాదంపై పోరాటమే జార్జిరెడ్డికి నిజమైన నివాళి అని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అఖండ అన్నారు. మంగళవారం ప్రభుత్వ కళాశాలలో జార్జిరెడ్డి 53వ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించారు. సాధారణ విద్యార్థిగా ప్రారంభించి, దౌర్జన్యాలను ఎదిరించి విద్యార్థులకు అండగా నిలిచారన్నారు. జిల్లా కార్యదర్శి మల్లికార్జున, రసూల్, శ్రీను, సిద్ధార్థ, సిద్దయ్య పాల్గొన్నారు.

వేరుశనగ వామి దగ్ధం

దేవనకొండ, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఐరన్‌బండ బీ.సెంటర్ గ్రామానికి చెందిన కురువ దస్తగిరికి చెందిన వేరుశనగ వామి దగ్ధమైంది. బాధితుడి కథనం మేరకు.. అయిదెకారల్లో సాగు చేసిన వేరుశనగ పొట్టును పొలంలోనే నిల్వ చేశాడు. మంగళవారం మధ్యాహ్నం దస్తగిరి పొలం పక్కన మంటలు చేలరేగి, వామికి వ్యాపించాయి. రూ.1.5లక్షలు నష్టపోయినట్లు రైతు వాపొయ్యారు.

ఇష్టపడి చదవాలి

మద్దికెర, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఇష్టపడి చదివితే ఏ రంగంలోనైనా రాణించవచ్చని ఎంఈవో రంగస్వామి, ఎస్ఐ విజయకుమార్ నాయక్ సూచించారు. మంగళవారం వశిష్ట పాఠశాలలో పాలిసెట్ కోచింగ్ విద్యార్థులకు ఆపద్బంధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత మెటీరియల్‌ను అందజేశారు. సమితి అధ్యక్షుడు చొక్కా సునీల్ కుమార్, వశిష్ట పాఠశాల ప్రిన్సిపాల్ ఫక్కీరప్ప ఉన్నారు.

రీ సర్వేతో భూ సమస్యలు తీరతాయి

మద్దికెర, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న రీ సర్వేతో రైతుల భూ సమస్యలు తీరతాయని తహసీల్దార్ హుశేన్‌సా హెబ్ అన్నారు. మంగళవారం మద్దికెరలో ర్యాలీ నిర్వహించి, గ్రామ సభ ఏర్పాటు చేశారు. ప్రతిరోజు ఒకోక్క టీం 20 ఎకరాలు మాత్రమే సర్వే చేస్తుందన్నారు. డీటీ యువరాజు, ఆర్ఐ రామదాసు ఉన్నారు.

బేకరీలో చోరీ

ఆలూరు, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వాసవి కల్యాణ మండపం కాంప్లెక్స్ బెంగళూరు బేకరీలో చోరీ జరిగింది. వివరాల మేరకు.. సోమవారం రాత్రి దుండగులు షట్టర్ తొలగించి రూ.28వేలు అపహరించుకు పోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహబూబ్ బాషామంగళవారం తెలిపారు.

సమస్యలను పరిష్కరించుకోవాలి

ఆలూరు, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): ప్రజలు తమ సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించుకోవాలని టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ సూచించారు. మంగళవారం మాట్లాడుతూ ప్రతి బుధవారం ఆలూరులోని పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిలో అర్జీలు ఇవ్వాలని, వినతులు స్వీకరించి, పరిష్కారానికి సంబంధిత అధికారులకు పంపుతామని సద్వినియోగించుకోవాలన్నారు.

రైతు సమస్యలను పరిష్కరించాలి


మాట్లాడుతున్న తహసీల్దార్ రమాదేవి

తుగ్గలి, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): రైతుల సమస్యలపై వచ్చిన దరఖాస్తులకు పరిష్కరించాలని తహసీల్దార్ రమాదేవి సూచించారు. మంగళవారం కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం ఏర్పాటు చేశారు. వీఆర్వోలు గ్రామాల్లో రైతుల సమస్యను పరిష్కరించాలని, సచివాలయంలో పరిష్కారం కాకపోతే తహసీల్దార్ దృష్టికి తీసుకురావాలన్నారు. డీటీ నాగరాజు, ఆర్ఐ వెంకట్రాముడు, వీఆర్వోలు నాగేంద్ర, కాశీరంగస్వామి, తదితరులు ఉన్నారు.

సీజనల్ హాస్టల్ తనిఖీ

తుగ్గలి, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెన్నంపల్లి, జొన్నగిరి గ్రామాల్లో సీజనల్ హాస్టళ్లను ప్రత్యేకాధికారి ఆదాం బాషా తనిఖీ చేశారు. నెల నుంచి ఏర్పాటు చేసిన హాస్టళ్ల నిర్వహణపై ఆయన విచారణ చేశారు. భోజనం, సౌకర్యాల వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎంఈవో రమావెంకటేశ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ఈకేవైసీ తప్పనిసరి

ఆదోని రూరల్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): కార్డుదారులు ఈ నెల 30లోగా ఈకెవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని తహసీల్దార్ శివరాముడు తెలిపారు. నియోజకవర్గంలో 26,774 మంది సభ్యులు ఉండగా, కొందరే ఈకెవైసీ చేశారన్నారు.

యువకుడి మృతి

దేవనకొండ, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): దేవనకొండకి చెందిన ప్రహ్లాద, లక్ష్మిదేవి కుమారుడు మహేష్ (27) గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు..


మహేష్ (ఫైల్)

మహేష్ ఐదేళ్లుగా హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ జాబ్ చేస్తున్నాడు. మంగళవారం ఉదయం చాతీలో నొప్పి రావడంతో కుటుంబసభ్యులు వైద్యశాలకు తరలించారు. కోలుకోలేక మృతి చెందాడు. మృతుడి భార్య ప్రస్తుతం గర్భిణి కుమారుడు ఉన్నారు.

ప్రమాదాల నివారణపై అవగాహన ఉండాలి

పత్తికొండ, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక అధికారి దినకర్‌బాబు అన్నారు. మంగళవారం అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని బస్టాండ్, లక్ష్మీథియేటర్, అంబేడ్కర్ కూడలిలో అగ్నిమాపక నివారణ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రమాదాల సమయంలో అప్రమత్తంగా ఎలా వ్యవహరించాలో దృశ్యరూపకంగా చేసి చూపించారు.


అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

కర్ణాటక మద్యం స్వాధీనం

క్రిష్ణగిరి, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): గ్రామ శివార్లలో ఉప్పరి మాదన్న పొలం వద్ద కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మల్లికార్జున తెలిపారు. క్రిష్ణగిరికి చెందిన పడిగె సుదాకర్ నుంచి 1248 ఒరిజినల్ చాయస్ డీలక్స్ విస్కీ 90ఎం.ఎల్ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నా మన్నారు. మరో నిందితుడు తుగ్గలి మండలం కొత్తపల్లె గుడిసెల గ్రామానికి చెందిన రాజేంద్రపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


నిందితుడు, మద్యంతో పోలీసులు

డీలర్‌పై కేసు నమోదు

వెల్దుర్తి, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): మండలంలో నరసాపురం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ కిరణ్‌పై కేసు నమోదు చేసినట్లు ఆర్ఐ మంజుల తెలిపారు. మంగళశారం సిబ్బంది సాయంతో చౌకదు కాణాన్ని(132906) తనిఖీ చేయగా, 2.43 క్వింటాళ్ల రాగులు స్టాకు తక్కువ రావడంతో డీలర్ 1955 చట్టం 6(ఎ) ప్రకారం కేసు నమోదు చేశామన్నారు.

సూదేపల్లెలో గ్రామసభ

వెల్దుర్తి, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని సూదేపల్లె గ్రామంలో తహసీల్దార్ చంద్రశేఖరవర్మ మంగళవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో రీసర్వే చేస్తున్నామని, రైతులు సహకరించాలని తెలిపారు. సర్వేయర్ హేమంత్‌రెడ్డి, వీఆర్వోలు మద్దిలేటి, ప్రసాద్ పాల్గొన్నారు.

అవిశ్వాసం పెడితే ఉలుకెందుకు?

- ఎమ్మెల్యే ప్రజలను మభ్య పెడుతున్నారు
- మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి


పార్టీలోకి కౌన్సిలర్‌ను ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే

ఆదోని అగ్రికల్చర్, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): తమ పార్టీ ఛైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెడితే మీకు ఉలుకెందుకని ఎమ్మెల్యే పార్థసారథిని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ ప్రశ్నించారు. బీజేపీలో చేరి, తిరిగి సొంత గూటికి వచ్చిన వైసీపీ కౌన్సిలర్ వాసీమ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకు రాకుండా ఎమ్మెల్యే పార్థసారథి మాటలతోనే కాలయాపన చేస్తున్నారన్నారు. వైసీపీ కౌన్సిలర్లకు డబ్బు ఆశ చూపి బీజేపీలో చేర్చుకున్నార న్నారు. వారు బీజేపీలో ఉన్నా, తిరిగి తమకే మద్దతు ఇస్తున్నారన్నారు. ప్రజలు మార్పు కోసం కూటమిని అధికారంలోకి తెస్తే దౌర్జన్యాలు, వసూళ్ల దందాలు బెదిరింపులతో ప్రజలను విసిగిస్తున్నారన్నారు. ఇకనైనా వీటికి స్వస్తి పలికి నియోజకవర్గ అభివృద్ధికి పాటుప డాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ వైసీపీ పట్టణ గౌరవ అధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి, వైస్ ఛైర్మన్ నరసింహులు, కౌన్సిలర్ సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

జాబ్ కార్డున్న వారందరికీ పనులు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

- వెల్దుర్తి ఏపీవో లక్ష్మన్న



వెల్దుర్తి, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): జాబ్‌కార్డు ఉన్న వారందరికీ ఉపాధి పనులు కల్పిస్తామని వెల్దుర్తి ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో లక్ష్మన్న తెలిపారు.

ప్రశ్న: మండలంలో ఎన్ని జాబ్ కార్డులు ఉన్నాయి. కూలీ ఎంత వస్తోంది?

జవాబు: 14,500 జాబ్‌కార్డులు ఉన్నాయి, కూలీలకు దినసరి వేతనం రూ.307లు ఇస్తోంది.

ప్రశ్న: నూతన జాబ్‌కార్డులు ఇస్తున్నారా?

జవాబు: ఫారం-1లో వివరాలు నమోదుచేసి కార్యదర్శితో సంతకం చేయించుకొని కార్యాలయంలో అందజేస్తే కొత్త కార్డులు ఇస్తున్నాం.

ప్రశ్న: అన్ని గ్రామాల్లో పనులు చేస్తున్నారా? ఎంతమంది కూలీలు వస్తున్నారు.

జవాబు: మండలంలో 23 పంచాయతీల్లో 41 గ్రామాల్లో ఉపాధి పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం 4వేల మంది కూలీలు పనులకు వస్తున్నారు.

ప్రశ్న: ఎంత మంది సిబ్బంది ఉన్నారు?

జవాబు: టెక్నికల్ అసిస్టెంట్లు 11 మందిరిగాను, 8మంది మాత్రమే ఉన్నారు. ముగ్గురు టీఏల కొరత ఉంది. అన్ని గ్రామ పంచాయతీలకు ఫీల్డు అసిస్టెంట్లు ఉన్నారు.

ప్రశ్న: మండలానికి ఎన్ని గోకు లం షెడ్లు మంజూరయ్యాయి?

జవాబు: 18 గోకులం షెడ్లు మంజూరయ్యాయి. ఇందులో 11 పూర్తయ్యాయి. మిగతావి నిర్మాణంలో ఉన్నాయి.

ప్రశ్న: షెడ్ల నిర్మాణానికి ఎంత వెచ్చిస్తారు?

జవాబు: రెండు పశువులకు రూ.1.15లక్షలు, నాలుగింటికి రూ.1.85లక్షలు, ఆరు పశువులకు రూ.2.35 లక్షలు.

ప్రశ్న: నీటి తొట్ల వివరాలు..

జవాబు: 21 నీటి తొట్లు మంజూరయ్యాయి. ఒక్కో తొట్టిని 40వేల లీటర్ల సామర్థ్యంతో నిర్మిస్తున్నాం. ఒక్కోదానికి రూ.33వేలు విడుదలవుతాయి.

ప్రశ్న: మండలానికి ఎన్ని ఎకరాల పండ్ల తోటలు మంజూరయ్యాయి?

జవాబు: మామిడి, చీని, దానిమ్మ, సపోటా, సీతాఫలం, మునగ, నిమ్మ, డ్రాగన్‌ఫ్రూట్, జామ, తైవాన్ జామ, కొబ్బరి, మల్లెపూలు, రోజాపూలు తదితర 18 రకాల పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం వందశాతం సబ్సిడీని అందిస్తోంది. మొక్కలను కూడా సరఫరా చేస్తున్నాం. ఈ ఆర్థిక సంవత్సరం మండలానికి 400 ఎకరాలు మంజూరయ్యాయి.

మఠానికి 1.50 కేజీల వెండి హారం



భక్తుడు బహూకరించిన 1.50 కేజీల వెండి హారాన్ని చూపుతున్న పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు

మంత్రాలయం, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠానికి బెంగళూరు చెందిన భాస్కర్‌రావు అనే భక్తుడు రూ.1.50 కేజీల వెండితో తయారు చేసిన హారాన్ని విరాళంగా అందజేశారు. మంగళవారం కుటుంబ సమేతంగా రాఘవేంద్రస్వామిని దర్శించుకొని మఠం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులకు ప్రత్యేకంగా, సుంద రంగా ఆకర్షణీయంగా తయారు చేయించిన హారాన్ని అందజేశారు. ఈ హారాన్ని పూర్వపు పీఠాధిపతి సుశమీంద్రతీర్థుల బృందావనానికి అలం కరణ చేయాలని దాత కోరారు. విరాళమిచ్చిన భక్తులకు, దాతలకు పీఠాధిపతి రాఘవేంద్రస్వామి మెమెంటో, శేషవస్త్రం, ఫలపుష్ప మంత్రా క్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మఠం ఏఏవో మాధవశెట్టి, మఠం మేనేజర్లు వెంకటేశ్ జోషి, సురేష్ కోనాపూర్, శ్రీపతాచార్, ఐపీ నరసింహమూర్తి పాల్గొన్నారు.

మంచాలమ్మకు పంచామృతాభిషేకాలు

మంత్రాలయం, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): వేదపండితుల మంత్రోచ్ఛరణాలు, మంగళవాయిద్యాల మధ్య పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు రాఘవేంద్రస్వామి మూల బృందావనం, మంచాలమ్మ దేవతకు విశేష అభిషేకాలు నిర్వహించారు. చైత్ర మాసం మంగళవారం శుభది నాన్ని పురస్కరించుకుని ఉదయం నుంచి రాఘవేంద్రస్వామికి, మంచాల మ్మకు ప్రత్యేక అభిషేకాలు చేసి హారతులు ఇచ్చి బంగారు, వెండి ఆభరణాలతో పాటు పట్టువస్త్రాలు, గులాబీ, వివిధ రకాల పుష్పాలతో చూడముచ్చటగా అలంకరించారు. భక్తులను ఇది ఎంతగానో ఆకట్టు కుంది. వివిధ రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున పాల్గొన్న భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

సవరించే అధికారాలు డీడీవోలకు ఇవ్వాలి

మంత్రాలయం, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల బదిలీల సమాచారం, అర్హతలను సవరించే అధికారాలు సంబంధిత డీడీవోలకు ఇవ్వాలని డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రామన్న అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పట్టుదలతో ఉపాధ్యా యుల బదిలీలను నిర్వహిస్తున్న అభిప్రాయాన్ని డీటీఎఫ్ అభినంది స్తుందని తెలిపారు. ఉపాధ్యాయ సమాచారం, కంప్యూటర్‌లో సవరించే అధికారం, డీఈవో కార్యాలయానికి కాకుండా డీడీవోలకే ఇవ్వాలని, లేదంటే జిల్లా కేంద్రానికి వంద కిలోమీటర్లు ఉండే ప్రాంతాల్లో ఉండే ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటారని వాపోయారు. రాష్ట్ర ప్రభు త్వం తీసుకున్న నిర్ణయాన్ని డీడీవోలకు ఇచ్చే విధంగా సవరణ చేయా లని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో డీటీఎఫ్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, శివశంకర్, గుమ్మ శ్రీను, జగదీష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టెక్స్‌టైల్ పార్కు స్థలం పరిశీలన

ఎమ్మిగనూరు రూరల్, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు మండల పరిధిలోని బనవాసిఫారంలో ఏర్పాటు చేయనున్న టెక్స్‌టైల్ పార్కు స్థలాన్ని కర్నూలు జాయింట్ కలెక్టర్ నవ్యా పరిశీలించారు. మంగళవారం సాయంత్రం ఆదోని నుంచి వస్తూ ఫారం సమీపంలో ఏర్పాటు చేయబోయే టెక్స్‌టైల్ పార్కు స్థలాన్ని పరిశీలించడంతో పాటు పక్కనే ఉన్న జగనన్న ఇంటి పట్టాల స్థలాన్ని కూడా పరిశీలించారు. పార్కు ఏర్పాటుకు పూర్తి వివరాలను తహసీల్దార్ శేషఫణిని అడిగి తెలుసుకు న్నారు. జేసీ వెంట సర్వేయర్ వాహిద్, ఇన్‌చార్జి ఆర్‌ఐ హఫీజ్ ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



కేజీబీవీలో సాంబార్‌ను పరిశీలిస్తున్న ఎంఈవో-2 శోభారాణి

కోసిగి, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): కేజీబీవీలో విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో-2 శోభారాణి అన్నారు. మంగళవారం పాఠశాలను ఎంఈవో-2 శోభారాణి సందర్శించి ప్రిన్సిపాల్ షబానా అజ్మీన్‌త కలిసి భోజనాన్ని పరిశీలించారు. సక్రమంగా విద్యార్థిను లకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని ఆదేశించారు. పాఠశాలలో వండిన ఆహారాన్ని చూసి ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాలలో సమస్యలు విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.

దుకాణాల దగ్ధం

రూ.2 లక్షల ఆస్తి నష్టం



అగ్నిప్రమాదానికి గురైన దుకాణాలు

ఎమ్మిగనూరు, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కూరగా యల సంత మార్కెట్లో మంగళవారం వేకువజామున అగ్నిప్రమాదం సంభవించింది. దీంతో రెండు వెల్డింగ్ దుకాణాలకు నిప్పంటుకొని కాలిపోయాయి. బాధితులు తెలిపిన వివరాలు.. కూరగాయల మార్కెట్లో కొంతకాలంగా యాకుబ్, రవూఫ్ వెల్డింగ్ దుకాణాలు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. అయితే మంగళవారం వేకువజామున దుకాణాల్లో నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. దీన్ని గమనించిన స్థానికులు దుకాణదారులకు సమాచారమిచ్చారు. బాధితులు వెంటనే దుకాణాల దగ్గరకు చేరుకొని మంటలను అదుపు చేశారు. అప్పటికే దుకాణాల్లో ఉన్న సామగ్రి కాస్త కాలిపోయింది. దీంతో దాదాపు రూ. 2లక్షలకు పైగా ఆస్తినష్టం జరిగినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

గోనెగండ్లలో పారిశుధ్య పనులు

గోనెగండ్ల, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన గోనెగండ్లలో నాలుగు రోజులుగా పంచాయతీ సిబ్బంది పారిశుధ్య పను లు చేపడుతున్నారు. డెంగీ, మలేరియా, తదితర వ్యాధులు ప్రబ లకుండా ఉండేందుకు గాను ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా మురికి కాలువలను శుభ్రం చేయడం, అందులోని చెత్తను గ్రామ శివార్లకు తరలించడం, బ్లీచింగ్ పౌడర్ వీధుల్లో, మురికి కాలువల్లో చల్లడం దోమలు పెరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

సీసీ రోడ్లకు నోచుకోని రాధాకృష్ణ కాలనీ

● ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులు

ఎమ్మిగనూరు, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): పట్టణంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న కాలనీల్లో రాధాకృష్ణ కాలనీ ఒకటి. ఇటీవల కాలంలో కాలనీలో ఉద్యోగులు, వ్యాపారులు, రైతులతో పాటు ఇతరవ ర్గాల ప్రజలు గృహాలను నిర్మించుకుంటున్నారు. గతంలో మునెప్పనగర్ వరకే పరిమితమైన గృహాల నిర్మాణాలు నేడు రాధాకృష్ణ కాలనీలోని చివరలో ఉన్న ఫంక్షన్ హాల్ వరకు అనేక మంది గృహాలు నిర్మించు కుంటున్నారు. మరి కొంతమంది నిర్మాణాలు చేసుకుంటున్నారు. గత ఏడాది కాలనీలో ఓ ప్రైవేటు నర్సింగ్‌హోం భారీగా ఏర్పాటు కావడంతో ఆ ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. అలాగే ఓ భారీ అపార్ట్ మెంట్ సైతం నిర్మాణం సాగుతోంది. అయితే కాలనీ అభివృద్ధి చెందినంతగా కాలనీలో రహదారులు, డ్రైనేజీలు,



రాధాకృష్ణ కాలనీలో రోడ్డు, డ్రైనేజీలు లేని దృశ్యం



సీసీరోడ్డుకు నోచుకోని బుడగజంగాల కాలనీకి వెళ్లే రహదారి

మంచినీటి కుళాయిలు ఏర్పాటుకు నోచుకోక పోవటంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వేసవికాలం కావటంతో ఎలాగో లాగు మట్టి రోడ్లపైనే రాకపోకలు సాగిస్తున్నారు. డ్రైన్లు లేకపోవటంతో ఇళ్లనుంచి మురుగు నీరు ఇళ్లపక్కనున్న ఖాళీస్థలంలో వదులు కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. కాలనీలో విద్యుత్ సౌకర్యం మాత్రం పుష్కలంగా ఉన్నప్పటికి రహదారులు లేక కాలనీవాసులకు ఇబ్బంది తప్పటం లేదు. మరీ ముఖ్యంగా వర్షాకాలంలో అయితే బురద కాళ్లతో ఇంటికి చేరుకోవా ల్సిన దుస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించ టంతో కాలనీల్లోని రహదారుల రూపురేఖలు మారుతాయని ఆయా కాలనీవాసులు ఎదురు చూస్తున్నారు. ఆదిశగా సీసీరోడ్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

రీసర్వేను పకడ్బందీగా చేపట్టాలి: డీఎల్‌పీవో

గోనెగండ్ల, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): త్వరలో ఇంటింట చేపట్టే స్వమిత్వఆబాది రీసర్వేను సచివాలయ ఉద్యోగులు, పంచాయతి సిబ్బం ది పకడ్బందీగా చేపట్టాలని ఆదోని డీఎల్‌పీవో నూర్జహన్ అన్నారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఇప్పటి వరకు ఇంటి పన్ను లు ఎంత శాతం వసూళ్లు చేశారని అడిగి తెలుసుకున్నారు. త్వరగా పన్నుల వసూళ్ల కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సిబ్బందికి సూచిం చారు. సచివాలయ ఉద్యోగులు, పంచాయతి సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎల్‌పీవో మాట్లాడుతూ రీసర్వేకు ప్రజలు కూడా సహకరించాలన్నారు. వచ్చే మే, జూన్ నెలలో ప్రతి గ్రామంలో ఈ పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో రీ సర్వే జరుగు తుందని ఈ సర్వేలో ప్రతి ఇంటి సరిహద్దులు కొలతలతో కూడిన డిజిటల్ పత్రంను సరిచేసి ఇంటి యజమానికి అందజేయబడుతుందని ఆమె తెలిపారు. చెత్త నుంచి సంపదను సృష్టించాలని గ్రామ పంచా యతీ కార్యదర్శికి కోరారు. రోజుకు ఎంత చెత్త సేకరిస్తున్నారు. సేకరిం చిన చెత్తతో ఎంత వరకు వర్మీకంపోస్టు తయారు చేస్తున్నారు. వర్మీ కంపోస్టును ఎలా తయారు చేస్తున్నారు. తయారు చేసిన కంపోస్టును



సచివాలయ ఉద్యోగులకు సూచనలిస్తున్న డీఎల్‌పీవో నూర్జహన్

ఎంత మేర అమ్మకాలు జరుపుతున్నారని పంచాయతీ కార్యదర్శి సతీ ష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల దగ్గర ఉన్న చెత్తను తీసుకువచ్చి వర్మికంపోస్టు ఎరువును తయారు చేసి అమ్మకాలు జరిపి ఆయా పంచాయతీలకు ఆదాయం తీసుకువచ్చే విదంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మేజర్ సర్పంచ్ హైమావతి, ఈవోఆర్‌డీ అనంతశయన, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఈరన్నస్వామి సన్నిధిలో ఎమ్మెల్సీ బీటీ నాయుడు



స్వామి వారి సన్నిధిలో ఎమ్మెల్సీ బీటీ నాయుడు

కౌతాళం, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): ఉరుకుంద ఈరన్నస్వామిని మంగళవారం ఎమ్మెల్సీ బిటీ నాయుడు దర్శించుకున్నారు. ఆలయ ఈఓ మేడిపల్లి విజయరాజు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయ ముఖద్వారం వద్ద ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుం భంతో స్వాగతంపలికి స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేయించారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి పూలు, శాలువాలతో సన్మా నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ రెండోసారి తాను ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా స్వామివారిని దర్శిం చుకుని మొక్కులు తీర్చుకున్నానని తెలిపారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. వీరి వెంట ఆలయ ఈఓ విజయరాజు, సూపరిటెండెంట్లు మల్లికార్జున స్వామి, వెంకటేశ్వర్లు, ఆలయ ప్రధాన ,ఉప ప్రధాన అర్చకులు ఈరప్ప స్వామి, మహదేవప్ప స్వామి ఆలయ సిబ్బంది వీరేష్ ఉన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన అవసరం

కరపత్రాలు పంపిణీ చేసిన అగ్నిమాపక శాఖ



మంటలను ఎలా ఆర్పుతారో చూపుతున్న అగ్నిమాపక సిబ్బంది

ఎమ్మిగనూరు, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): అగ్నిప్రమాదాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎమ్మిగనూరు అగ్నిమాపక కేంద్రం అధికారి రామాంజనేయులు తెలిపారు. అగ్నిమాపక వారోత్సవా ల్లో భాగంగా రెండో రోజు మంగళవారం పట్టణంలోని శివసర్కిల్‌లో ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించి కరపత్రాలను పంపిణీ చేశారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు మంటలను ఎలా ఆర్పుతారో డెమో చేసి చూపారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ రామాంజనేయులు మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలన్నారు. ప్రమాద సంఘటనలు జరిగిన వెంటనే ఫైర్ స్టేషన్‌కు 101కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్తిపన్ను వసూలుపై దృష్టి సారించాలి

మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి

ఎమ్మిగనూరు, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): పురపాలక సంఘం పరిధిలో ఆస్తిపన్ను వసూలుపై అధికారులు, సిబ్బంది దృష్టి సారిం చాలని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఆదేశించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ, శానిటేషన్, ఎన్విరాన్ మెంటల్, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రజలకు కల్పిస్తున్న ఆస్తిపన్ను వడ్డీపై 50 శాతం రాయతీ, 2025-26 ఆర్థిక సంవత్సరం కు సంబంధించి ముందస్తు ఆస్తిపన్ను ఈనెల 30లోపు చెల్లించిన వారికి 5 శాతం రిబేటు గురించి ప్రజలకు అవగాహన కల్పించి వసూలు చేయాలన్నారు. ఇంటింటి నుంచి పొడి చెత్త, తడి చెత్త వేర్వేరుగా సేక రించుట, ప్లాస్టిక్ నిషేధం ఏమేరకు అమలవుతుంది అనే అంశాలపై సమీక్ష నిర్వహించి తగిన సూచనలు ఇచ్చారు. అనంతరం పట్టణానికి తాగునీటిని నిలువచేసే గుడికల్ చెరువును పరిశీలించారు. ఎల్లెల్సీ కాలువలో నీటి సరఫరా నిలిచిపోవటంతో గుడికల్ చెరువునుంచి దిగువకు నీరు వెళ్లకుండా బండ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఈ రాజునాయ్, ఆర్ఓ అస్లామ్, ఏఈ శరత్ చంద్ర, ఎస్ఐ శ్రీనివాసులు, ఆర్ఐ సూరి బాబు, నరసన్న, షేక్షావలి పాల్గొన్నారు.

క్రీడాకారిణికి ఆర్థిక సాయం



క్రీడాకారిణి ముస్కాన్‌కు నగదు, బ్యాగ్‌ను అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు

మంత్రాలయం, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 21 నుంచి మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో జరిగే 14వ జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారిణి ముస్కాన్‌కు ఆర్థిక సాయం అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు హంపయ్య తెలిపారు. మంగళ వారం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువతున్న ముస్కాన్‌కు బెంగళూరు చెందిన ఐకాన్ ఇంజనీరింగ్ మేనేజింగ్ డైరెక్టర్ నూరుల్లా ఆ విద్యార్థికి రూ.5వేల నగదును అందజేసినట్లు తెలిపారు. ఆర్థిక సాయం ఇచ్చిన నూరుల్లాకు ఉపాధ్యాయులు రామన్న, విఠోబరావు, గోట్ల చంద్రశేఖర్, రామన్న, ఫిజికల్ డైరెక్టర్లు బసవరాజు, నరసిం హరాజు అభినందించారు.

చదువుకు పేదరికం అడ్డుకాదు

ఇంటర్‌లో 966 మార్కులు సాధించిన నిరుపేద విద్యార్థి

మంత్రాలయం, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయంలో కూలీ పనులకు వెళ్లి చదివించుకునే విద్యార్థి కురువ వెంకటేశ్ చదువులు పేదరికానికి అడ్డుకాదని నిరూపించాడు. ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీలో 966 మార్కులు సాధించాడు. పదో తరగతి వరకు జడ్పీ ఉన్నత పాఠశాలలో చదివి ఉపాధ్యాయులు రామన్న కృషితో ఏపీఆర్‌జేసీ అన్నమయ్య జిల్లా కేడీపల్లి ఏపీఆర్‌జేసీ ప్రభుత్వ కళాశాలలో చదివి 966 మార్కులు సాధించి చదువుకు పేదరికం అడ్డుకాదని తెలిపాడు. తండ్రి లేకపోయినా తల్లి కూలీ పనులు చేస్తూ కురువ వెంకటేశ్‌ను చదివిస్తూ వచ్చింది. ఇంటర్‌లో ఉన్నత మార్కులు సాధించిన కురువ వెంకటేశ్‌కు ఉపాధ్యాయులతో పాటు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

క్యాన్సర్‌తో అప్రమత్తంగా ఉండాలి

గోనెగండ్ల, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): క్యాన్సర్‌తో మహిళలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఆర్‌బీఎస్‌కే, ఎన్‌సీడీ సీడీ, ప్రోగ్రామ్ ఆఫీసర్ సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఆరోగ్యకేంద్రంలో సామాజిక, మహిళా ఆరోగ్య కార్యకర్తలకు, ఎన్‌సీడీ సీడీ ఆర్‌బీఎస్‌కే, వ్యాధుల స్క్రీనింగ్ పురోగతి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్‌కుమార్ మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధులైన రొమ్ముక్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌లు మహిళలకు సోకుతున్నాయని అందు కు గాను ప్రభుత్వం క్యాన్సర్ సర్వేలు చేపట్టిందని ఆయన తెలిపారు. క్యాన్సర్ పట్ల వారికి అవగాహన కల్పించడం ఆరోగ్యశాఖ అధికారులు, ఆరోగ్యకార్యకర్తల బాధ్యత అని అన్నారు. ఆరోగ్యసిబ్బంది ప్రతి రోజు గ్రామాల్లో సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలని, రోజుకు తప్పనిసరిగా 40 గృహాలను సందర్శించి అనుమానితులను గుర్తించాలని కోరారు. స్క్రీ నింగ్‌లో బాగంగా సామాజిక ఆరోగ్యకార్యకర్తలు, ఆశావర్కర్లు క్యాన్సర్ వల్ల కలిగే దుష్ప్రబావాలపై ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు.



మాట్లాడుతున్న సతీష్ కుమార్

ఎన్‌సీడీ 3.0 యాప్‌లో ఎప్పటికి కప్పుడు సమాచారం నమోదు చేయా లని ఈ విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక వైద్యులు రంగారవళి, డైస్ మేనేజర్, వైద్యులు కార్తీక్, ఎంపీహెచ్‌ఈవో, ఏఎన్ఎమ్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా సుంకులా పరమేశ్వరి దేవర



అమ్మవారికి బోనాలు తీసుకెళ్తున్న భక్తులు

గోనెగండ్ల, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎర్రబాడు గ్రామంలో సుంకులా పరమేశ్వరి దేవరను భక్తులు, గ్రామపెద్దలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి భక్తులు మేళతాళలతో దేవాలయానికి వెళ్లి బోనాలను సమర్పించారు. ఈ దేవర మహోత్సవంకు ఎర్రబాడు గ్రామస్థులే కాక కర్నూలు, బళ్లారి, మహబుబ్‌నగర్, ఆదోని ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజ రయ్యారు. మండలానికి చెందిన పలు పార్టీల రాజకీయ నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఏడాది వర్షాలు సకాలంలో కురిసి ప్రజలు సఖంగా ఉండాలని కోరారు. మధ్యహ్నం అన్నసంతర్పణ కార్యక్రమం దేవాలయాల దగ్గర భక్తులు చేపట్టారు. సాయంత్రం భజన కార్యక్రమం చేపట్టారు. దేవరలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

సైబర్ నేరాల నివారణపై అవగాహన ఉండాలి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ నిరంజన్‌రెడ్డి

పెద్దకడుబూరు , ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతం లోని ప్రజలు సైబర్ నేరాల నివారణపై అవగాహన కలిగి ఉండాలని పెద్దకడుబూరు ఎస్ఐ నిరంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో ప్రజలకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, శాంతి భద్రతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ నెంబర్లు అడిగితే చెప్పరాదన్నారు. అలాగే వాహనాలు నడిపే సమ యంలో రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. హెల్మెట్ లేకుం డా ద్విచక్ర వాహనాన్ని నడపరాదన్నారు. గ్రామంలోని ప్రజలు శాంతి యుతంగా జీవించాలన్నారు. ఏఎస్ఐ ఆనంద్, సిబ్బంది ఉన్నారు.

ఎల్లెల్సీకి నీరు నిలిపివేత

● గోనెగండ్ల సెక్షన్‌కు చేరిన 146 క్యూసెక్కులు
● జీడీపీకి 82 క్యూసెక్కుల నీరు మళ్లింపు

గోనెగండ్ల, ఏప్రిల్ 15(ఆంధ్రజ్యోతి): తుంగభద్ర డ్యామ్ దగ్గర ఎల్లెల్సీ ద్వారా అంధ్రప్రదేశ్‌కు విడుదల అవుతున్ననీటి వాటను మంగ ళవారం డ్యామ్ అధికారులు నిలిపివేశారు. దీంతో మంగవారం ఉదయం వరకు విడుదలైన నీరు మాత్రమే అంధ్ర కు చేరుతుంది. ఈనీరు మరో రెండు రోజులు అరకొరగా చేరుతున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలు పుతున్నారు. గోనెగండ్ల సెక్షన్‌కు 146క్యూసెక్కుల నీరు విడుదల అయిం ది. ఈనీటిలో 64 క్యూసెక్కుల నీటిని కోడుమూరుకు విడుదల చేశారు. ఇప్పటికే ఈ ఏడాది ఎల్లెల్సీ కింద సాగు, తాగునీటి సమస్య లేకుండా చూసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. కొన్ని రోజుల నుంచి ఆంధ్ర బార్డర్ హోళగుంద, ఆదోని, ఎమ్మిగనూరు, గోనెగండ్ల, కోడు మూరు సెక్షన్‌లలో ఉన్న నీటి కుంటలు, వాగులు, వంకలు, చెరువులు, సమ్మర్ స్టోరేజి ట్యాంక్‌లను నీటితో నింపేందుకు చర్యలు తీసుకున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

మరో రెండు రోజులు ఎల్లెల్సీ నీరు మళ్లింపు

గాజులదిన్నె ప్రాజెక్టుకు మరో రెండు రోజులు తుంగభద్ర దిగువ కాలువ నీటిని గోనెగండ్ల ఎస్కేప్ చానల్ ద్వారారోజుకు 82 క్యూసెక్కుల నీటిని ఇరిగేషన్ అధికారులు మళ్లిస్తున్నారు. ఎల్లెల్సీ కాలువకు నీటి విడుదలను అధికారులు నిలిపివేయడంతో ప్రస్తుతం విడుదల అవు తున్న నీటిని గాజులదిన్నె ప్రాజెక్టు మళ్లించనున్నట్లు అధికారులు తెలి పారు. ప్రాజెక్టులో ప్రస్తుతం నీరు 1.2 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. జూన్, జూలై నెలలోవర్షాలు కురిసే వరకు ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నీటితోనే తాగునీటి పథకాలకు కొనసాగించాల్సి వస్తుంది. ఎండ వేడిమి కారణంగా రోజుకు 30 నుంచి 40 క్యూసెక్కుల నీరు ఆవిరి(వృధా) అవు తుంది. ప్రాజెక్టు కింద సాగుచేసిన 13,000 ఎకరాలకు మరో నాలుగు రోజులు నీటి విడుదల చేయనున్నట్లు తెలుస్తుంది.



ఎల్లెల్సీ నీటిని ఎస్కేప్ చానల్ ద్వారా గాజులదిన్నె ప్రాజెక్టుకు మళ్లించిన దృశ్యం